# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్

14-5-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 54

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## బండి బాగోతంపై
# ఢిల్లీ నజర్

### సంజయ్ కుమారుడి నిర్వాకం కేంద్రం దృష్టికి

- జాతీయ మీడియాలో ప్రసారం కావడంతో నజర్
- తెలంగాణ డీజీపీ వివరణ కోరిన కేంద్ర హోంశాఖ
- బీజేపీ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించే అవకాశం
- కేంద్ర మంత్రి పదవికి ఎసరు వచ్చే ప్రమాదం
- క్యాబినెట్ విస్తరణలో బండి సంజయ్ కి ఉద్వాసన?

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి సన్ స్ట్రోక్ గట్టగానే తగిలేలా కనిపిస్తోంది. ఆయన కుమారుడు సాయి భగీరథ్ పోక్సో కేసులో ఇరుక్కోవడం రాజకీయంగా సంజయ్ ని ఇబ్బందుల్లోకి నెట్టింది. ఐదు రోజులుగా రాష్ట్రం పరిధిలోనే ఉన్న ఈ వ్యవహారం ఇప్పుడు జాతీయ స్థాయికి వెళ్లింది. తెలంగాణలో జరుగుతున్న వ్యవహారాన్ని పలు జాతీయ చానళ్లు ప్రసారం చేయడంతో ఇది ఢిల్లీ పెద్దల దాకా చేరింది. దీంతో తదుపరి ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ బీజేపీలో ఫైర్ బ్రాండ్ గా పేరు పొందిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ వ్యవహారం రోజు రోజుకూ

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణలో పోస్టర్ల రాజకీయం!

- బండి సంజయ్ కుమారుడు పరారీ అంటూ హైదరాబాదులో పోస్టర్లు
- రాజకీయ రంగు పులుముకుంటున్న వివాదం

## మమతా బెనర్జీకి
# మరో ఛాన్స్!

- నందిగ్రామ్ స్థానానికి రాజీనామా చేసిన సీఎం సువేందు
- గతంలో ఇదే స్థానం నుంచి ఓడిపోయిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి
- మరోసారి ఆ సాహసం చేస్తారా?
- తేలని విపక్ష నేత ఎంపిక

పశ్చిమ బెంగాల్లో ప్రతిపక్ష నేత ఎవరు? తృణమూల్ కాంగ్రెస్ నుంచి ఎవరు ఎంపిక అవుతారు? బిజెపిని ఢీకొట్టే సమర్థుడైన నాయకుడు ఎవరు? పొలిటికల్ వర్గాల్లో దీనిపైనే ఆసక్తికర చర్చ నడుస్తోంది. బెంగాల్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. బిజెపి ముఖ్యమంత్రిగా సువేందూ అధికారి ప్రమాణ స్వీకారం చేశారు.



**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:**
మంత్రులు ప్రమాణం చేశారు. కానీ తృణముల్ కాంగ్రెస్ నుంచి ప్రతిపక్ష నేత ఎవరన్నది ఇంతవరకు క్లారిటీ లేదు.

**ప్రతిపక్ష నేత కోసం..:** తృణమూల్ కాంగ్రెస్ లో మమతా బెనర్జీ తర్వాత.. ఎవరు అంటే అభిషేక్ బెనర్జీ పేరు వినిపిస్తుంది. కానీ ఆయన ఎంపీగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు మమతా బెనర్జీ ఓడిపోయారు.

మిగతా 2లో



# విజయ్ అధికారం పదిలం

- అసెంబ్లీలో నెగ్గిన బలపరీక్ష
- మ్యాజిక్ ఫిగర్ కంటే 26 మంది ఎమ్మెల్యేలు అదనపు మద్దతు
- అన్నా డీఎంకే చీలిక వర్గంతో సునాయాసంగా గట్టెక్కిన వైనం
- డీఎంకే సభ బహిష్కరణ

**క్రైమ్ మిర్రర్, తమిళనాడు బ్యూరో:**
తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అనుకున్నది సాధించారు. బలపరీక్షలో నెగ్గారు. అసెంబ్లీలో తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలు విజయ నేతృత్వంలోని ప్రభుత్వం 144 ఓట్ల మెజారిటీతో నెగ్గింది. మొత్తం 234 స్థానాలు ఉన్న అసెంబ్లీలో..



## కింజరాపు రామ్మోహన్ నాయుడు కు షాక్!

- పౌర విమానయాన శాఖ నుంచి తొలగింపు
- కొత్తగా పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కేటాయింపు
- మంత్రివర్గ విస్తరణలో చేర్పులు, మార్పులు

**క్రైమ్ మిర్రర్, ఢిల్లీ:** కేంద్ర మంత్రివర్గం నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు తొలగింపు ఉంటుందా? ఆయనను కేంద్ర పౌర విమానయాన శాఖ నుంచి తొలగిస్తారా? వేరే శాఖను కేటాయిస్తారా?

- మిగతా 2,3వ పేజీలో

## ప్రధాని మోడీ పొదుపు పిలుపు ఆవశ్యం

- మనం కూడా ఆచరించి భాగస్వాములం అవుదాం
- కాన్వాయ్‌లు, భద్రతా సిబ్బందిని కుదించుకుందాం
- నిడమర్రులో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు



మిగతా 2,3లో

## భారత్‌కు ఇంధన కొరత
# రానివ్వం

- సరఫరాలో లోటు రాకుండా చూస్తాం
- రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ హామీ

# హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

### ఫ్యూచర్ సిటీలో ఊబర్ కార్పోరేట్ ఆఫీస్

### సిఎం రేవంత్‌రెడ్డితో భేటీలో సిఇవో దారా ఖోస్రోషాహి వెల్లడి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన

- మిగతా2వ పేజీలో

# అమూల్ పాలధరలు పెంపు

- లీటర్‌కు రెండు రూపాయలు పెంచిన సంస్థ
- నేటినుంచే పెంచిన ధరలు అమల్లోకి
- అదే బాటలో మదర్ డెయిరీ కూడా పెంపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అమూల్ బ్రాండ్‌పై పాల ఉత్పత్తులు విక్రయించే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ పాల ధరలను పెంచింది. లీటర్‌కు రూ.2 చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మే 14 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి.

- మిగతా 2వ పేజీలో

## బీజింగ్ చేరుకున్న ట్రంప్

- 9 ఏళ్ల తరవాత మళ్లీ చైనా పర్యటన






# మళ్లీ ఐ బొమ్మ!

- నెట్టింట సైట్ హల్ చల్
- కొత్త సినిమాలు ప్రత్యక్షం
- ఆందోళనలో తెలుగు చిత్ర పరిశ్రమ

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** తెలుగు చిత్ర పరిశ్రమను మరోసారి పైరసీ భూతం వెంటాడుతోంది. ఒకవైపు డిజిటల్ విప్లవం.. మరోవైపు పైరసీతో చిత్ర పరిశ్రమ కుదేలు అవుతోంది. తాజాగా మరోసారి ‘ఐ బొమ్మ’ నెట్టింట ప్రత్యక్షం కావడం సంచలనంగా మారింది.




# తెలంగాణలో పోస్టర్ల రాజకీయం!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** బండి సంజయ్ చుట్టూ రాజకీయ కుట్ర జరుగుతోందా? కుమారుడి వివాదానికి రాజకీయరంగు పులిమేందుకు ప్రయత్నిస్తున్నారా? దానిని నేరంగా చూడడం లేదా? రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారా? బాధితురాలికి న్యాయం జరుగుతుందా? తెలంగాణ పొలిటికల్ వర్గాల్లో ఇప్పుడు దీనిపైనే చర్చ నడుస్తోంది. ఈ వివాదం చుట్టూ రాజకీయ రంగు పులుముకున్నట్లు స్పష్టమవుతోంది.

**ఫోక్సో కేసు నమోదు**

బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై ఫోక్సో కేసు నమోదయింది. పోలీసులు ఎప్పటికీ ఆయనకు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరు కాబోతుండడం వంటి పరిణామాలు జరుగుతుండగానే.. పరారీ లో ఉన్నట్లు పోస్టర్లు వేయడం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి, నల్లగండ్ల వంటి ప్రాంతాల్లో ఈ పోస్టర్లు కనిపిస్తున్నాయి. దీనిని ఒక రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని ఉద్దేశం కనిపిస్తోంది. నిందితుడి పై ఉన్న అభియోగాలను చట్టపరంగా విచారించాల్సింది పోయి.. ఇలా ప్రచారం కోసం వాడుకోవడం చూస్తుంటే కాస్త ఇబ్బందికరమే. ఇన్ని పరిణామాల నడుమ బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందా? లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**బలమైన వాదనలు..**

ఈ కేసుకు సంబంధించి భగీరథ్ తరుపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాదులు కోర్టులో ప్రస్తావించిన అంశాలు రాజకీయం ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తున్నాయి. బాధితురాలు వయస్సు పై గతంలో ఉన్న రికార్డులను, రాష్ డ్రైవింగ్ కేసు చార్జి సీట్లను చూపిస్తూ అవి మేజర్ అని వాదనలు వినిపిస్తున్నారు. ఇవన్నీ కోర్టు పరిధిలో అంశాలైనప్పటికీ.. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ కేసును రాజకీయం చేయాలని చూడడం.. తాజాగా పోస్టర్లు వేసి ప్రచారం చేస్తుండడం గమనార్హం. అయితే తాజా పరిణామాలతో బాధితురాలికి న్యాయం జరుగుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. రాజకీయ అంశాలను జోడించి పక్కదారి పట్టిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. రాజకీయం అంటే ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి. కానీ ఒకరి కుటుంబం పై లక్ష్యంగా చేసుకొని ఈ పోస్టర్లు వేయడం సంస్కారం కాదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ తీరు వల్ల నేరం పక్కదారి పట్టడమే కాకుండా.. బాధితురాలి ప్రయోజనాలను దెబ్బతీసే అవకాశం ఉంది. ఈ పోస్టర్లు వేసిన వారు ఎవరు తమ పేర్లు మాత్రం రాయలేదు. కానీ దీని వెనుక రాజకీయ వ్యూహకర్తల ఐడియా ఒకటి ఉంటుందన్నది ఒక అనుమానం.

# హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు.పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశంలోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. సీఎం సూచనపైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# బీజింగ్ చేరుకున్న ట్రంప్

బీజింగ్: మూడు రోజుల పర్యటన కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బీజింగ్‌కు చేరుకున్నారు. చివరిసారి 2017లో ట్రంప్ చైనా వెళ్లారు. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ చైనా పర్యటనకు వెళ్లారు. ఇరాన్ యుద్ధం, చైనాతో ట్రేడ్ వార్, తైవాన్‌కు అమెరికా ఆయుధాల విక్రయం నేపథ్యంలో ఈ పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆయా విషయాలపై చైనా అధ్యక్షుడు జిన్ పింగ్‌తో ట్రంప్ చర్చించనున్నట్టు సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు కూడా చైనా చేరుకున్నారు. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌తో పాటు చైనా వెళ్లారు. తాను కూడా బీజింగ్ చేరుకున్నట్టు మస్క్ ట్వీట్ చేశారు. అమెరికా అధికారులతో పాటు యాపిల్ సీఈవో టిమ్ కుక్, ఎన్‌విడియాకు చెందిన జెన్సన్ హువాంగ్ వంటి అగ్రశ్రేణి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా చైనాకు వెళ్లినట్టు సమాచారం . చైనాతో అమెరికా టెక్‌కు సంబంధించి పెద్ద ఒప్పందం చేసుకునే అవకాశం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి .

# ప్రధాని మోడీ పొదుపు పిలుపు ఆవశ్యం

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి,మే13 (ఆర్ఎన్ఎ): పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని ప్రకటించిన 8 పొదుపు సూచనలు పాటించాలని ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. మరో రెండు రోజుల్లో ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా ఓ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు, ప్రజలు కూడా బాధ్యతగా ఉండాలని సూచించారు. ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు 8 సూచనలను మనం పాటించాలని.. తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించాలని దిశానిర్దేశర చేశారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన పొదుపు సూచనలపై సీఎం స్పందించారు. నిడమర్రులో సీఎం చంద్రబాబు బుధవారం పర్యటించారు. కిమ్స్ ఆస్పత్రికి భూమి పూజ చేశారు. బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, అమలాపురం ఎంపీ హరీశ్ బాలయోగి, మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని.. దీని వల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది రియాలిటీ అని.. ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తుందని.. దీనిని ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానాన్ని అమలు చేసే పరిస్థితులు వస్తాయని.. దేశం మొత్తం దుబారాను తగ్గించాలని మార్గనిర్దేశర చేశారు. పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లటం అందరికీ చాలా పెద్ద ఫ్యాషన్‌గా మారిందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి



ప్రజాప్రతినిధులు ఆదర్శంగా నిలవాలని.. సెక్యూరిటీని కూడా కుదించుకోవాలని సూచించారు. విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ సూచించారని.. దీనిని కూడా మనం పాటిద్దామని పిలుపునిచ్చారు. మన దేశంలో, రాష్ట్రంలోనూ మంచి పర్యాటక ప్రాంతాలున్నాయని వివరించారు. ప్రజలు విదేశాలకు వెళ్లడం కంటే మన పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. 'నాదేశం- నా బాధ్యత' అనే ఆలోచనను ప్రజలంతా ఆచరించాలని అన్నారు. రెండు రోజుల్లో ఈ విషయంపై చర్చించి స్పష్టమైన ప్రకటన చేస్తామని తెలిపారు. బంగారం కొనడాన్ని కూడా తగ్గించాలని ప్రధాని చెప్పారని ప్రస్తావించారు. దీనిపైనా ప్రజలు ఆలోచన చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# బండి బాగోతంపై ఢిల్లీ నజర్

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రరూపం దాలుస్తోంది. మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై భగీరథ్ పై పోలీసులు పోక్సో కేసు నమోదు చేయగా.. అతణ్ని ఇంకా అరెస్టు చేయకపోవడంతో తెలంగాణ సమాజం నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇవి ఆందోళన స్థాయికి చేరుకొని.. మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు, విపక్ష రాజకీయ పార్టీలు భగీరథ్ ను అరెస్టు చేయాలంటూ రోడ్డెక్కాయి. పలు చోట్ల ఆయా సంఘాలు ఆందోళనకు దిగాయి. కొందరు వ్యక్తులు బండి భగీరథ్ కనిపించడంలేదంటూ హైదరాబాద్ నగరంలో పోస్టర్లు అంటించారు. పోక్సో కేసు నిందితుడైన భగీరథ్ ఎవరికైనా కనిపిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. పోస్టర్ లో బండి సంజయ్ ఫొటోను కూడా ముద్రించారు. మరికొందరు హైదరాబాద్ మెట్రో రైల్ లో ప్రయాణికులను కలుస్తూ కేంద్ర మంత్రి కొడుకు చేసిన ఘనకార్యం ఇదీ అంటూ వారికి వివరించారు. ఇలా రకరకాల రూపాల్లో వ్యవహారం రచ్చకెక్కడంతో విషయం కాస్తా జాతీయ మీడియా దృష్టికి చేరింది. జాతీయ చానళ్లన్నీ "కేంద్ర సహాయ మంత్రి బండి కుమారుడిపై పోక్సో కేసు నమోదైంది" అంటూ.. హెడ్ లైన్స్ తో హోరెత్తించాయి. అంతేకాకుండా.. దీనికి కర్ణాటకలోని మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ ఉదంతాన్ని జత కలిపి మీడియాలో పెద్ద ఎత్తున చర్చలు, వివరణలు, వార్తలు ప్రసారం చేశాయి. మరోవైపు ఈ పరిణామం జరుగుతున్న క్రమంలోనే కేంద్ర మహిళా కమిషన్ తోపాటు.. కేంద్ర హోంశాఖ కూడా ఆరా తీసినట్టు పేర్కొన్నాయి. పైగా, బండి సంజయ్ కేంద్ర హోంశాఖకే సహాయ మంత్రిగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.

**సంజయ్ లో ఆందోళన**

తాను మంత్రిగా ఉన్న శాఖ.. తనకే తెలియకుండా తన కుమారుడి కేసు గురించి ఆరా తీయడంపై బండి సంజయ్ లో ఆందోళన మొదలైనట్లు తెలుస్తోంది. సంజయ్ కుమారుడి చర్యతో బీజేపీ ప్రస్తుతం తెలంగాణలో ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. దీనిని వ్యతిరేకించాలో, వెనకేసుకు రావాలో తెలియక ఆ పార్టీ నేతలు సతమతమవుతున్నారు. ఇక ఈ ఉదంతంపై జాతీయ స్థాయిలో మరింత ప్రచారం జరిగితే పరిస్థితేంటన్న ఆందోళన కాషాయ పార్టీ నేతల్లో నెలకొంది. దీంతో ముందుగా జాగ్రత్త పడాలన్న యోచన కూడా బీజేపీ అధినాయకత్వం చేస్తుందన్న ప్రచారం మొదలైంది. త్వరలో ప్రధాని మోదీ తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించనున్నట్టు ఇప్పటికే వార్తలు వస్తున్నాయి. కొందరు మంత్రులను తప్పించి.. ఆ స్థానాల్లో మరికొందరు కొత్తవారికి అవకాశం ఇవ్వాలని మోదీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే బండి సంజయ్ కి ఉద్వాసన పలికే అవకాశం కూడా ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ఏమైనా కఠిన నిర్ణయాలు తీసుకుంటే బండి సంజయ్ రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడే పరిస్థితి ఉంటుంది.

# మమతా బెనర్జీకి మరో ఛాన్స్!

దీంతో పార్టీ శాసనసభ పక్ష నేత ఎవరు అనేది ఇంతవరకు క్లారిటీ రావడం లేదు. పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మమతా బెనర్జీ ఎమ్మెల్యేగా ఓడిపోవడం అనేది కీలక మలుపు. కానీ ఇప్పుడు ఆమెకు ఎమ్మెల్యేగా గెలిచే ఛాన్స్ వచ్చింది. ఎందుకంటే ముఖ్యమంత్రిగా ఎంపికైన సువేందూ అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్ తో పాటు భవానిపూర్ లో విజయం సాధించారు. అయితే మమతా బెనర్జీ సొంత కోట అయిన భవానీపూర్ స్థానాన్ని తన వద్ద ఉంచుకోవాలని భావిస్తున్నారు. తన రాజకీయ కంచుకోటగా భావించే నందిగ్రామ్ స్థానానికి మాత్రం ఆయన రాజీనామా చేశారు.

**నందిగ్రామ్ కంచుకోట..**

నందిగ్రామ్ అంటే సువేందూ అధికారి రాజకీయ కోట. సాధారణంగా సొంత నియోజకవర్గాన్ని వదులుకునేందుకు ఎవరు ఇష్టపడరు. కానీ వ్యూహాత్మకంగా సువేందు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని వెనుక లోతైన రాజకీయ వ్యూహం ఉంది. భవానిపూర్ స్థానాన్ని మమతా బెనర్జీకి దక్కకుండా చేయడమే ఆయన ప్రధాన ఉద్దేశం. ఒకవేళ భవానిపూర్ కు రాజీనామా చేసి ఉంటే.. బై ఎలక్షన్ లో సానుభూతి ద్వారా మమతా బెనర్జీ గట్టక్కవచ్చు. అసెంబ్లీలో అడుగుపెట్టి అవకాశం ఉంది. అది జరగకుండా ఉండాలంటే భవానీపూర్ నియోజకవర్గాన్ని తన వద్ద ఉంచుకోవాలి. తనకు పట్టున్న నందిగ్రామ్ లో మమతా బెనర్జీని మరోసారి ఓడించడం ద్వారా రాజకీయంగా దెబ్బతీయాలన్నది సువేందు ప్రణాళిక.

**డైలమాలో టిఎంసి..**

అయితే తాజా పరిణామాలతో తృణమూల్ కాంగ్రెస్ డైలమాలో పడింది. ఎందుకంటే ఇదే నందిగ్రామ్ లో 2021 ఎన్నికల్లో ఓడిపోయారు మమతా బెనర్జీ. ఆ చేదు అనుభవం ఇప్పటికీ వెంటాడుతోంది. పైగా బీజేపీ అధికారంలో ఉంది. అధికారి కంచుకోట. ఎట్టి పరిస్థితుల్లో అక్కడ పోటీ చేస్తే బిజెపి రికార్డు విజయం సాధిస్తుంది. అది అసలకే ఎసరు వస్తుంది. కానీ మమతా బెనర్జీ మొండిఘటం. తప్పకుండా నందిగ్రామ్ లో పోటీ చేసి తన పట్టు నిలుపుకుంటారని తృణమూల్ కాంగ్రెస్ భావిస్తోంది.. కానీ అది తృణముల్ కాంగ్రెస్ నిర్ణయం పై ఆధారపడి ఉంటుంది.



# విజయ్ అధికారం పదిలం

మెజారిటీ మార్కు 118 కాగా.. మరో 24 మంది ఎమ్మెల్యేల మద్దతు కూడా పొందింది. విజయ్ ఆశించిన దానికంటే ఎక్కువ మద్దతు లభించింది. దీంతో ఆయన అధికారానికి తాత్కాలికంగా ఎటువంటి డోకా లేదు.

**అతిపెద్ద పార్టీగా..**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీ కే అతి పెద్ద పార్టీగా అవతరించింది. సాధారణ మెజారిటీకి కూత వేటు దూరంలో నిలిచిపోయింది ఆ పార్టీ బలం. 234 స్థానాలు ఉన్న తమిళనాడులో టీవీ కేకు దక్కిన నియోజకవర్గాలు 107. మొత్తం 108 స్థానాలను ఆ పార్టీ దక్కించుకుంది. కానీ రెండు చోట్ల పోటీ చేసిన విజయ్ గెలిచారు. దీంతో ఒక నియోజకవర్గానికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దీంతో విజయ్ బలం 107కు పడిపోయింది. అయితే నాటకీయ పరిణామాల నడుమ విజయ్ కు కాంగ్రెస్, వి సి కె, సిపిఐ, సిపిఎం తదితర పార్టీలు మద్దతు ప్రకటించాయి. మరోవైపు అన్నాడీఎంకే లో చీలిక వర్గంలో ఉన్న 22 మంది ఎమ్మెల్యేలు సైతం విజయ్ ప్రభుత్వానికి జై కొట్టారు. దీంతో టీవీ కె సునాయాసంగా బలపరీక్షను నెగ్గింది.

**హార్స్ ట్రేడింగ్ అంటూ డిఎంకె ఆరోపణ**

మరోవైపు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న డీఎంకే సభ నుంచి వాకౌట్ చేసింది. ప్రతిపక్ష నేత ఉదయనిది స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే సభ్యులు అసెంబ్లీలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఓటింగ్ కు ముందే డీఎంకే ఎమ్మెల్యేలందరూ సభ నుంచి వాకౌట్ చేశారు. రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు టీవీకెను వ్యతిరేకించిన విషయాన్ని లెక్కలతో సహా చెప్పుకొచ్చారు ఉదయనిది స్టాలిన్. హార్స్ ట్రేడింగ్ కు పాల్పడుతున్నారని.. అవినీతిపరుల మద్దతు తీసుకుంటున్నారని విమర్శలు చేశారు. మరోవైపు బిజెపి ఈ ఓటింగ్ లో తటస్థంగా ఉంది. పిఎంకె ఎమ్మెల్యేలు ఓటింగ్కు దూరంగా ఉన్నారు. పళని స్వామి వెనుక ఉన్న అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. ఓటింగ్ ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి విజయ్ తన ప్రభుత్వం సెక్యులర్ మార్గంలో నడుస్తుందని స్పష్టం చేశారు. బలపరీక్ష ముగిసిన అనంతరం స్పీకర్ ప్రభాకర్ అసెంబ్లీని నిరవధికంగా వాయిదా వేశారు.

# అమూల్ పాలధరలు పెంపు

అమూల్ స్టాండర్డ్ మిల్క్, గేదె పాలు, ఆవు పాలు, గోల్డ్, స్లిమ్ / ట్రిమ్, టీ-స్పెషల్ పాల ధరలు లీటరుకు రూ.2 చొప్పున పెరగనున్నాయి. గతేడాది మే 1న చివరి సారిగా ధరలు సవరించింది. ఉత్పత్తి వ్యయం పెరిగిన నేపథ్యంలో ధరల పెంపు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అమూల్ తెలిపింది. పశువుల దాణా, ప్యాకేజింగ్ ఖర్చులు, చమురు ధరలు పెరుగుదల దీనికి కారణమని పేర్కొంది. పాల రకాన్ని బట్టి లీటరుకు 2.5 నుంచి 3.5 శాతం మేర ధరలు పెరుగుతున్నాయని, ఆహార పదార్థాల ద్రవ్యోల్బణంతో పోలిస్తే ఈ పెంపు తక్కువేనని పేర్కొంది.మదర్ డెయిరీ కూడా పాల ధరలను పెంచింది. లీటరుకు రూ.2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. మే 14 నుంచి పెరిగిన పాల ధరలు అమల్లోకి రానున్నాయని తెలిపింది. పాల ధరలను అమూల్, మదర్ డెయిరీ పెంచిన నేపథ్యంలో ఇతర కంపెనీలూ ఇదే బాటలో పయనించే అవకాశం ఉంది.




# మళ్లీ ఐ బొమ్మ!

(మొదటి పేజీ తరువాయి)

ఈ సైట్ నిర్వాహకుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రవి అరెస్టు కావడంతో ఇక ఐ బొమ్మ ముగిసిన అధ్యయమని అంతా భావించారు. ఈ కేసులో నిందితుడు రవి బెయిల్ పై విడుదలైన కొద్ది రోజులకే ఆన్లైన్ లో మళ్లీ ఈ సైట్ ప్రత్యక్షం కావడం తెలుగు చిత్ర పరిశ్రమలో కలకలం రేపుతోంది.

**నిర్వాహకుడి అరెస్టుతో..**

తెలుగు చిత్ర పరిశ్రమకు ఐ బొమ్మతో భారీ దెబ్బ తగిలింది. సినిమాలు విడుదలైన మరుక్షణం ఈ సైట్లో ప్రత్యక్షం అయ్యేవి. దీనిపై సినీ ప్రముఖుల విజ్ఞప్తి మేరకు, ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసులు ఐ బొమ్మ సైట్ నిర్వాహకుడిగా భావిస్తున్న రవిని అరెస్టు చేశారు. దీంతో సినీ నిర్మాతలంతా ఊపిరి పీల్చుకున్నారు. అప్పట్లో సైట్ పూర్తిగా నిలిచిపోయింది కూడా. కానీ




తాజాగా మరోసారి పునరుద్ధరించబడింది. ఇప్పటికే థియేటర్లలో ఆడుతున్న చిత్రాలు సైతం ఆ సైట్లో కనిపించడం ప్రారంభించాయి. రవి బెయిల్ పై రావడం. వెంటనే సైట్ ఆపరేషన్లు ప్రారంభం కావడం వెనుక ఉన్న నెట్వర్క్ ను చేదించడం ఇప్పుడు పోలీసులకు సవాల్ గా మారింది. అత్యాధునిక టెక్నాలజీతో డొమైన్లను మారుస్తూ వస్తున్న ఈ పైరసీ ముఠాను అరికట్టడంలో పోలీస్ శాఖ విఫలమవుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

**థియేటర్ల నిర్వహణ కష్టం..**

ఇప్పటికే థియేటర్ల నిర్వహణకు సంబంధించిన సంక్షోభం చిత్ర పరిశ్రమలో ఉంది. దానికి తోడు ఇప్పుడు పైరసీ వెంటాడుతోంది. ఇలా అయితే థియేటర్ల మనుగడ కష్టమని చిత్ర పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. కోవిడ్ తర్వాత ప్రేక్షకుల అభిరుచి పూర్తిగా మారిపోయింది. ఓటిటి సంస్కృతితో థియేటర్లకు వచ్చి సినిమాలు చూసేవారు తక్కువయ్యారు. ఏదో పండగల సమయంలో మాత్రం థియేటర్లలో జనాలు కనిపిస్తున్నారు. అయితే ఐ బొమ్మ నిలిచిపోవడంతో ఆనందపడ్డ చిత్ర పరిశ్రమ ప్రముఖులకు.. ఆనందం ఎంతో కాలం నిలవలేదు.



## భారత్‌కు ఇంధన కొరత

# రానివ్వం

**మాస్కో, (క్రైమ్ మిర్రర్):** ఇంధన సరఫరా విషయంలో భారత ప్రయోజనాలకు నష్టం జరగనివ్వబోమని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ హామీనిచ్చారు. ఇంధన సరఫరాకు సంబంధించిన ఒప్పందాలన్నింటినీ నెరవేర్చుతామన్నారు. త్వరలో భారత పర్యటనకు రానున్న లావ్రోవ్ ఓ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. భారత్, రష్యాల మధ్య సంబంధాలు స్నేహంపై ఆధారపడి ఉన్నాయని, వాటి దారులు వేరయ్యే పరిస్థితి ఎప్పటికీ ఉండదని స్పష్టం చేశారు. ఇంధన సరఫరా విషయంలో భారత ప్రయోజనాలకు నష్టం జరగనివ్వం. చమురు సరఫరాలో ఆటంకం కలగనివ్వం. భారత అవసరాల దృష్ట్యా గ్యాస్, చమురు, బొగ్గు వంటివి సరఫరా చేస్తూనే ఉంటాం. భారత్-రష్యా బంధాలను బలహీనపరిచేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాల పట్ల ఇరు దేశాలు అప్రమత్తంగా ఉండాలి. కుడంకుళం అణు విద్యుత్ కేంద్రం కోసం కొత్త పవర్ యూనిట్ల నిర్మాణంలో మా సహకారం కొనసాగుతుంది' అని లావ్రోవ్ తెలిపారు. హిందూ-రూసీ భాయ్ భాయ్ అనేది మన సంస్కృతిలో ఒక భాగం. భారతీయ సినిమాలు, రాజ్ కపూర్, టెలివిజన్ సిరీస్‌లకు రష్యాలో ఎంతో ఆదరణ ఉంది. సైనిక సహకారం, ఇంధన సరఫరాలు, ఆర్థిక వ్యవస్థ.. ఇలా ఎన్నో రంగాల్లో ఇరు దేశాల మధ్య బంధం చాలా దృఢంగా ఉంది. అది ఎప్పటికీ కొనసాగుతుంది' అని లావ్రోవ్ స్పష్టం చేశారు.

# కింజరాపు రామ్మోహన్ నాయుడు కు షాక్!

(మొదటి పేజీ తరువాయి)

అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు అలానే ఉన్నాయి. త్వరలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న సంకేతాలు వస్తున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రావడంతో.. కచ్చితంగా మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది. ఈనెల 15న విదేశీ పర్యటనకు వెళ్ళనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. ఈనెల 20న తిరిగి చేరుకోనున్నారు. ఏ క్షణంలోనైనా మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం సాగుతోంది. అయితే ఈ సారి కీలక శాఖలకు సంబంధించిన మంత్రుల ఉద్వాసన ఉంటుందన్న ప్రచారం ఉంది. అందులో ప్రధానంగా కింజరాపు రామ్మోహన్ నాయుడు పేరు వినిపిస్తోంది.

**కీలకమైన శాఖ కేటాయింపు..**

2024 సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాకుళం ఎంపీగా మూడోసారి విజయం సాధించారు కింజరాపు రామ్మోహన్ నాయుడు. కేంద్రంలో తెలుగుదేశం కీలక భాగస్వామి కావడంతో మంత్రివర్గంలో ఆ పార్టీకి ఛాన్స్ దక్కింది. కింజరాపు రామ్మోహన్ నాయుడు తో పాటు పెమ్మసాని చంద్రశేఖర్ కు అవకాశం దక్కింది. అయితే రామ్మోహన్ నాయుడుకు ఏకంగా పౌర విమానయాన శాఖ దక్కడం విశేషం. అయితే వరుసగా పౌరవిమానయాన శాఖలో జరిగిన పరిణామాలతో రామ్మోహన్ నాయుడు పనితీరుపై విమర్శలు వచ్చాయి. పౌర విమానయాన శాఖ విషయంలో కొన్ని చేదు అనుభవాలు ఆయనకు ఎదురయ్యాయి. 2025 జూన్ 12న అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఆ దుర్ఘటనలో 260 మంది ప్రాణాలు కోల్పోయారు. అటు తరువాత ఇండిగో విమాన సంక్షోభంలో సైతం పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్న రామ్మోహన్ నాయుడు విఫలమయ్యారని ఆరోపణలు వినిపించాయి. అటు తర్వాత మహారాష్ట్రలో విమాన ప్రమాదంలో అక్కడి డిప్యూటీ సీఎం అజిత్ పవర్ మృతి చెందారు. ఇలా వరుస ఘటనలు కింజరాపు రామ్మోహన్ నాయుడు నిర్వహిస్తున్న శాఖ పరిధిలో ఉండడంతో.. ఆయన చుట్టూ విమర్శలు వచ్చాయి.

**శాఖ మార్పు ఖాయం..**

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కింజరాపు రామ్మోహన్ నాయుడుకు శాఖ మార్పు ఉంటుందన్న ప్రచారం సాగుతోంది. ఆయనకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖను కేటాయిస్తారన్న టాక్ నడుస్తోంది. గతంలో ఆయన తండ్రి కింజరాపు ఎర్రం నాయుడు ఆ పదవులు నిర్వర్తించేవారు. ఇప్పుడు రామ్మోహన్ నాయుడుకు అదే శాఖలు కేటాయించడం ద్వారా ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు పౌర విమానయాన శాఖ మంత్రిగా అవకాశం దక్కినప్పుడే భిన్న స్వరం వినిపించింది. తొలుత తన తండ్రి నిర్వహించిన పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖను ఇస్తారని భావించారు. అయితే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణలో తన తండ్రి పదవులు ఆయనకు ఇస్తారని ప్రచారం సాగుతోంది.

**ఆ ఫ్యామిలీకి ప్రత్యేక స్థానం..**

తెలుగుదేశం పార్టీలో కింజరాపు కుటుంబానికి ప్రత్యేక స్థానం. చంద్రబాబు కుడి భుజంగా ఉండేవారు కింజరాపు ఎర్రం నాయుడు. ఇదే టిడిపి ద్వారా ఆయన శ్రీకాకుళం ఎంపీగా చాలాసార్లు ప్రాతినిధ్యం వహించారు. వాజ్పేయి ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2010లో అకాల మరణం చెందారు. ఆయన వారసుడిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు రామ్మోహన్ నాయుడు. మంచి వాగ్దాటితో మాస్ ఫాలోయింగ్ ఉన్న నాయకుడిగా ఎదిగారు. మూడుసార్లు శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా గెలుస్తూ వస్తున్నారు. చిన్న వయసులోనే కేంద్ర మంత్రివర్గం లో చోటు దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణలో ఆయన మార్పు ఉంటుందన్న ప్రచారం ఉంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు

## పశువుల అక్రమ రవాణాపై నిఘా

**రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టుల ఏర్పాటు**

**ఘర్షణలు తలెత్తకుండా కఠిన చర్యలకు ఆదేశం**

**అధికారులతో డిజిపి సివి ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్**

హైదరాబాద్: ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను డిజిపి సివి ఆనంద్ ఆదేశించారు. అలాగే సోషల్ మీడియాలో పుకార్లు పుట్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణెళి లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫిట్ టు ట్రాన్స్‌పోర్టేషన్', 'ఫిట్ టు స్లాటర్' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ హెచ్చరించారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు మీరి రాద్ధాంతం చేసే వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రెండువర్గాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు. పోలీస్, మున్సిపల్ పశుసంవర్ధక, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని, ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకొని సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవాలని సూచించారు. సీజ్ చేసిన పశువులను సంరక్షించేందుకు తగిన విస్తీర్ణంలో క్యాటిల్ పాండ్‌లను ఏర్పాటు చేయాలని, అక్కడ పశువులకు అవసరమైన సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గందరగోళం సృష్టించేలా పోస్టులు పెట్టే వారిని స్టేషన్లకు పిలిపించి హెచ్చరించాలని చెప్పారు. గతంలో బక్రీద్ సందర్భంగా నమోదైన కేసులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు.

మున్సిపల్ అధికారులు బక్రీద్ పండుగ అప్రమత్తతో ఉన్నారని స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ తెలిపారు. కౌ స్లాటర్ యాక్ట్, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ చట్టాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కె. ఇలంబర్తి మాట్లాడారు. పశువుల రవాణాకు సంబంధించిన సర్టిఫికెట్లను ఇచ్చేందుకు వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో వెటర్నరీ డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపీ, శాంతిభద్రతల డీజీపీ మహేశ్ ఎం భగవత్, ఐజీపీలు చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, కార్తికేయ, ఇంటెలిజెన్స్ డీఐజీ భాస్కరన్ తదితరులు తగు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, అన్ని జిల్లాల ఎస్పీలు, వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# పోగొట్టుకున్న మంగళసూత్రం భక్తురాలికి అప్పగింత

## దర్శనానికి వెళుతుండగా జారి పడిపోగా గుర్తించిన సెక్యూరిటీ

నంద్యాల,మే13: ప్రస్తుత మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. బంగారం కొనడం సామాన్యులకు ఎంతో కష్టంగా మారింది. అలాంటిది.. బంగారు వస్తువు దొరికినప్పటికీ దురాశకు పోకుండా నిజాయితీతో ఆ వస్తువును పోగొట్టుకున్న వారికి అప్పగించారు సెక్యూరిటీ సిబ్బంది. ఈ ఘటన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో చోటు చేసుకుంది.శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనార్థం వచ్చిన ఓ భక్తురాలు ఆలయ ప్రాంగణంలో నడుచుకుంటూ వెళ్తుండగా, ఆమె మెడలోని బంగారు మంగళసూత్రం జారి కింద పడిపోయింది. ఆ సమయంలో అక్కడే విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి మంగళసూత్రం దొరికింది. వెంటనే ఆ బంగారు గొలుసును ఆలయ సూపరింటెండెంట్ గంజి రవికి అప్పగించారు. దీనిపై సమాచారం అందుకున్న చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు వెంటనే అప్రమత్తమై, ఆలయ పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఫుటేజీ ఆధారంగా ఆ ఆభరణం ఎవరికి సంబంధించిందో గుర్తించి, సదరు భక్తురాలిని సంప్రదించారు. ఆమె వద్ద తగిన ఆధారాలను సేకరించిన అనంతరం, అధికారుల సమక్షంలో ఆ బంగారు మంగళసూత్రాన్ని ఆమెకు క్షేమంగా అందజేశారు. తమ విలువైన ఆభరణం తిరిగి లభించడంతో భక్తురాలు ఆనందభాష్పాలతో అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీగా వ్యవహరించిన సెక్యూరిటీ సిబ్బందిని సిఎస్ఓ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించగా, ఈ విషయం తెలుసుకున్న ఇతర భక్తులు కూడా వారిని కొనియాడారు

# 15న ఆధారాలతో విచారణకు వస్తా

## పోలీసులకు బండి భగీరథ్ లేఖ

హైదరాబాద్: పేట్ బషీరాబాద్ పోలీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఓ లేఖ పంపించారు. బుధవారం మధ్యాహ్నం పోలీసుల ఎదుట హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, వ్యక్తిగత కారణాల నేపథ్యంలో మే 15వ తేదీన విచారణకు హాజరవుతానని తన లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు సిట్ అధికారులకు ఈమెయిల్‌తో పాటు అధికారిక లేఖను కూడా బండి భగీరథ పంపించారు.

# లిఫ్ట్‌లో మరో చిన్నారి మృత్యువాత

హైదరాబాద్: గచ్చిబౌలిలో తీరని విషాదం చోటుచేసుకుంది. లిఫ్టులో ఇరుక్కుని మరో చిన్నారి మృత్యువాత పడింది. గౌలిదొడ్డిలోని ఒక ఉమెన్స్ పీజీ హాస్టల్‌లో ఓ బాలిక లిఫ్ట్ లో ఇరుక్కుని మృతి చెందింది. వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఒక కుటుంబం ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి.. గౌలిదొడ్డి లోని మహి ఉమెన్స్ పీజీ హాస్టల్ లో వంట పనులు చేస్తూ జీవనం సాగిస్తోంది. ఆ కుటుంబానికి చెందిన ఐదేళ్ల చిన్నారి బిస్తూ గోష్, స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. బుధవారం ప్రమాదవశాత్తు అపార్ట్‌మెంట్‌లోని లిఫ్ట్ ఆ చిన్నారి గ్రౌండ్ ఫ్లోర్ నుండి ఐదో అంతస్తుకు వెళ్తున్న క్రమంలో.. మూడవ అంతస్తు వద్ద చిన్నారి జుట్టు లిఫ్ట్ డోర్లలో ఇరుక్కుపోయింది. అది గమనించేలోపే లిఫ్ట్ కదలడంతో.. చిన్నారి తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న స్థానికులు డయల్ 100కు కాల్ చేయగా.. పోలీసులు, హైడ్రా, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు.




క్రైమ్ మిర్రర్

# ఎడిటోరియల్

4 గురువారం 14-5-2026

## బండి భగీరథ్ పై పోస్టర్లు..

హైదరాబాద్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. మైనర్ బాలికపై అత్యాచారం, వేధింపుల వంటి ఆరోపణలతో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కాగా.. ఈ కేసులో సిట్ అధికారులు విచారణ కూడా జరుపుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ విచారణకు హాజరు కావాలంటూ.. నిన్ననే సిట్ అధికారులు బండి భగీరథ్‌కు నోటీసులు జారీ చేయడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలోనే ఆయన ఇవాళ ఇప్పటివరకు విచారణకు హాజరు కాకపోవడం గమనార్హం. మరోవైపు.. ఇవాళ తెల్లవారుజామునే హైదరాబాద్ నగర వ్యాప్తంగా బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు అంటూ పోస్టర్లు కనిపించడం తీవ్ర కలకలం రేపుతోంది. హైదరాబాద్ నగరంలోని ప్రముఖ ప్రాంతాలైన జూబ్లీహిల్స్ బస్ స్టాండ్ (జేబీఎస్), సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఖైరతాబాద్ వంటి రద్దీగా ఉండే ప్రదేశాల్లో.. పెద్ద ఎత్తున పోస్టర్లు అంటించారు. ఆ పోస్టర్లపై బండి సంజయ్, బండి భగీరథ్ కలిసి ఉన్న ఫోటోలను ప్రింట్ చేయించారు. ఇక అందులో 'బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు!' అంటూ పైన రాసి ఉంది. ఇక కింద.. 'కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు, పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్ కనిపించడం లేదు. ఆచూకీ తెలిస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి!' అని రాసి ఉంది. తెలుగుతో పాటు ఇంగ్లీష్‌లలో రాసి ఉన్న పోస్టర్లను కూడా గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి అంటించినట్లు తెలుస్తోంది. అయితే ఈ పోస్టర్లను బుధవారం రోజున తెల్లవారుజామున జీహెచ్ఎంసీ సిబ్బంది కొందరు తొలగించారు. ఈ క్రమంలోనే రోడ్లపై వెళ్తున్న పలువురు వాహనదారులు ఆగి.. ఎందుకు తొలగిస్తున్నారంటూ ప్రశ్నించారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో రైలులో కూడా కొంతమంది వ్యక్తులు.. పోస్టర్లు పట్టుకుని.. బండి భగీరథ్ అనే వ్యక్తి కనిపించడం లేదని.. తెలిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని ప్రచారం చేశారు. ఇక గత కొన్ని రోజులుగా బండి భగీరథ్ సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంచాడని.. అతడి ఆచూకీ ఇంకా దొరకలేదని పోలీసులు పేర్కొంటున్నారు. ఇక ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలోని సిట్.. బండి భగీరథ్ ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజరు కావాలని మంగళవారం రోజునే నోటీసులు జారీ చేసినప్పటికీ.. అతడు రాకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరోవైపు.. తనపై నమోదైన పోక్సో కేసును కొట్టివేయాలంటూ.. బండి భగీరథ్ ఇటీవలె తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. అయితే ఆ పిటిషన్ గురువారం విచారణకు రానుంది.

**అమ్మాయి మైనర్ కాదా....**

గత కొన్ని రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా పెను సంచలనం రేపిన బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో సినిమాను మించిన ట్విస్ట్‌లు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే బాలిక తల్లి బండి భగీరథ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మొదట పట్టించుకోలేదని.. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరేడ్ గ్రౌండ్స్ సభలో తల్లికుమార్తెలం ఆత్మహత్య చేసుకుంటామని తేల్చి చెప్పడం, సోషల్ మీడియాలో బండి భగీరథ్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఆడియోలు వైరల్ కావడం.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే విమర్శల నేపథ్యంలో.. బండి భగీరథ్‌పై పోక్సో కేసును నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై పోలీసులు సరైన సమయంలో చర్యలు తీసుకోలేదంటూ వచ్చిన వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డీజీపీ సీవీ ఆనంద్‌కు ఆదేశాలు జారీ చేయగా.. సిట్ ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్నారు. అయితే తాజాగా ఈ కేసులో మరో కోణం వెలుగులోకి వచ్చింది. బండి భగీరథ్ కేసులో బాధితురాలిగా పేర్కొంటున్న బాలిక వయసుపై ఇప్పుడు తీవ్ర చర్చ జరుగుతోంది. బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో అసలు బాధితురాలు వయసు కీలకంగా మారింది.

## నీ జీవితానికి నీవే దిక్సూచి: లోపలి స్వరాన్ని నమ్ము!



**మనిషి జీవితం అంటేనే ఒక అంతుచిక్కని అద్భుత ప్రయాణం. పురిటిపాప గొంతులో పలికే తొలి ఏడుపు నుండి, కడశ్వాస విడిచే వరకు సాగే ఈ జీవనయానంలో ఎన్నో మలుపులు, మరెన్నో సందేహాలు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ప్రతి అడుగులోనూ మనకు కొన్ని ప్రశ్నలు ఎదురవుతుంటాయి. ఆ సంధిగ్ధ సమయాల్లో మనం ఏం చేస్తున్నాం? ప్రపంచం ఏం చెప్తుందో వింటున్నాం, పక్కింటి వారి సలహాలకు ప్రాధాన్యతనిస్తున్నాం, గూగుల్ సెర్చ్ ఇంజిన్లలో సమాధానాలు వెతుకుతున్నాం.**

కానీ, ఒక్క క్షణం ఆగి, మన లోపలి ప్రపంచంలోకి తొంగి చూస్తున్నామా? మన గుండె చప్పుడులో దాగి ఉన్న నిగూఢ సత్యాన్ని అడుగుతున్నామా? హృదయాన్నే అడగాలి ఇది కేవలం ఒక అందమైన వాక్యం కాదు, జీవితాన్ని సరైన దారిలో నడిపించే ఒక దిక్సూచి. నేటి ఆధునిక యుగంలో మనం ప్రతిదానికీ లాజిక్ (తర్కం) వెతుకుతున్నాం. డేటా, అనలిటిక్స్, లాభనష్టాల లెక్కలు ఇవే మన జీవితాన్ని శాసిస్తున్నాయి. ఒక నిర్ణయం తీసుకోవాలంటే బుర్రని వేడిక్కించుకుంటాం. బుద్ధి చాలా తెలివైనదే కావచ్చు, కానీ దానికి పరిమితులు ఉంటాయి. బుద్ధి మనకు దారిని మాత్రమే చూపిస్తుంది, కానీ ఆ దారిలో నడిచే ఉత్సాహాన్ని, గమ్యాన్ని చేరినప్పుడు కలిగే తృప్తిని అందించేది మాత్రం హృదయమే. ప్రకృతిని గమనించండి, అక్కడ తర్కం కంటే అనుభూతికే ప్రాధాన్యత ఎక్కువ. ఒక రైతు తన పొలంలో విత్తనం నాటే ముందు, ఆ మట్టిని చేతుల్లోకి తీసుకుని స్పర్శిస్తాడు. ఆ మట్టి తడిని, దాని వాసనను చూసి ఈ ఏడాది పంట ఎలా ఉంటుందో అతని హృదయం ఇట్టే చెప్పేస్తుంది. అక్కడ ఏ సైన్స్ ప్రయోగాలు పనికిరావు. అలాగే, ఒక తల్లి తన బిడ్డ రోదిస్తున్నప్పుడు ఏ వైద్య పుస్తకాన్ని తిరగేయదు. ఆ ఏడుపులో ఉన్నది ఆకలా, అలకనా లేక ఏదైనా శారీరక ఇబ్బందా అనేది ఆమె హృదయానికి మాత్రమే తెలిసిన రహస్యం. కళాకారుడి కుంచె నుండి జాలువారే రంగులైనా, కవి కలం నుండి కురిసే అక్షరాలైనా అవన్నీ మెదడులోని మేధస్సు నుండి కాకుండా, హృదయపు లోతుల్లోని ఆవేదన లేదా ఆనందం నుండి పుట్టుకొస్తాయి. చాలాసార్లు మనం జీవితంలో పొరపాట్లు చేసినప్పుడు, నా మనసు ముందే చెప్పింది ఇది వద్దు అని, కానీ వినలేదు అని బాధపడుతుంటాం. మన హృదయం ఎప్పుడూ ఒక హెచ్చరిక గంటను మోగిస్తూనే ఉంటుంది. ఒక అనవసరమైన బంధంలో ఇరుక్కున్నప్పుడు లేదా నచ్చని ఉద్యోగంలో నలిగిపోతున్నప్పుడు లోపల ఒక రకమైన అశాంతి కలుగుతుంది. అది మన హృదయం ఇచ్చే సంకేతం. తెలుగు సాహిత్యంలో దీనినే అంతరాత్మ అంటారు. మహాకవి శ్రీశ్రీ అన్నట్లు, నిజం నిప్పు లాంటిది. ఆ నిజం మన హృదయం అనే గనిలోనే దాగి ఉంటుంది. దానిని వెలికితీయాలంటే బయటి శబ్దాలను తగ్గించుకుని, లోపలి నిశ్శబ్దాన్ని వినడం నేర్చుకోవాలి. మన పూర్వీకులు "మనసా వాచా కర్మణా" అని ఊరికే అనలేదు. మన ఆలోచన, మాట, చేసే పని ఈ మూడూ హృదయంతో అనుసంధానమైనప్పుడే మనిషికి సంపూర్ణత్వం సిద్ధిస్తుంది. లోకం కోసం ముసుగులు వేసుకుని బ్రతకడం కంటే, మనసుకు నచ్చినట్లు జీవించడంలోనే అసలైన కిక్కు ఉంటుంది. ప్రేమ ఈ రెండు అక్షరాల అనుభూతిని వర్ణించడానికి ప్రపంచంలో ఏ భాషలోని పదాలూ సరిపోవు. ప్రేమ తర్కానికి అందని పరమాద్భుతం. ఒక వ్యక్తిని మనం ఎందుకు ప్రేమిస్తున్నాం అని బుద్ధిని అడిగితే అది ఆస్తిపాస్తులు, అందచందాల జాబితా ఇస్తుంది. కానీ అదే ప్రశ్నను హృదయాన్ని అడిగితే, అది కేవలం ఆత్మీయత అనే సమాధానం ఇస్తుంది. ఈ కాలంలో ప్రేమ అనేది సోషల్ మీడియా స్టేటస్‌ల మీద, కులమతాల లెక్కల మీద, బ్యాంక్ బ్యాలెన్స్‌ల మీద ఆధారపడిపోతోంది. ఇవన్నీ కేవలం బాహ్యమైన అడ్డంకులు మాత్రమే. రెండు హృదయాలు నిజంగా లయబద్ధంగా కలిసినప్పుడు, ఏ అడ్డుగోడలూ వాటిని ఆపలేవు. తెలుగు సినిమాల్లోనూ, సాహిత్యంలోనూ హృదయమే హృదయాన్ని వెతుకుతుంది అనే మాట అందుకే అంత పాపులర్ అయ్యింది. మీ జీవిత భాగస్వామిని ఎంచుకునేటప్పుడు పదిమంది సలహాల కంటే, మీ మనసులో కలిగే ఆ స్పందననే నమ్మండి. ఎందుకంటే ఆ బంధాన్ని నిలబెట్టుకోవాల్సింది సమాజం కాదు, మీ హృదయం. నేటి యువత ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు కెరీర్ ఎంపిక. తల్లిదండ్రుల ఆకాంక్షలు, స్నేహితుల పోలికలు, సమాజం ఇచ్చే గౌరవం వీటన్నింటి మధ్య తమ అసలైన ఇష్టం ఏంటో విద్యార్థులు మర్చిపోతున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయితేనే లైఫ్ అనుకోవడం లేదా మెడిసిన్ చేస్తేనే హోదా అనుకోవడం ఒక భ్రమ. మీకు చిత్రలేఖనం ఇష్టమై ఉండవచ్చు, లేదా మీకు వంట చేయడం మీద మక్కువ ఉండవచ్చు. కానీ లోకం కోసం మీరు నచ్చని పనిని ఎంచుకుంటే, ప్రతి రోజూ ఉదయం ఆఫీసుకి వెళ్లడం ఒక భారంగా మారుతుంది. ఒకసారి ఆలోచించండి, రవీంద్రనాథ్ ఠాగూర్ తన హృదయంలోని కవిత్వాన్ని వినకుండా కేవలం వ్యాపారం చూసుకుంటే మనకు గీతాంజలి దక్కేదా? గాంధీజీ తన అంతరాత్మ చెప్పిన అహింసా మార్గాన్ని నమ్మకుండా ఉంటే చరిత్ర ఎలా ఉండేది? మన తెలుగు వాగ్గేయకారులు, విశ్వనాథ సత్యనారాయణ వంటి మహానుభావులు తమ హృదయానికి నచ్చిన సాహిత్యం కోసం జీవితాన్ని అంకితం చేశారు కాబట్టే వారు చిరంజీవులయ్యారు. విజయానికి కొలమానం బ్యాంక్ బ్యాలెన్స్ కాదు, మనం చేసే పనిలో మన హృదయం ఎంతవరకు ఉందనేది ముఖ్యం.

జీవితం ఎప్పుడూ పూలబాట కాదు. ఒక్కోసారి ఊహించని తుఫానులు చుట్టుముడతాయి. ఆర్థిక ఇబ్బందులు, ఆత్మీయుల దూరం, అనారోగ్యం ఇలాంటి సమయాల్లో మనం దిక్కుతోచక తల పట్టుకు కూర్చుంటాం. వెంటనే జ్యోతిష్యుల దగ్గరికో, ఇతరుల దగ్గరికో సలహాల కోసం పరిగెడతాం. కానీ కష్టాల్లో ఉన్నప్పుడు మనకు అసలైన ఓదార్పు ఇచ్చేది మన హృదయమే. పాత రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఒక అలవాటు ఉండేది. ఏదైనా పెద్ద సమస్య వస్తే, చెరువు గట్టుకో లేక పొలం దగ్గరికో వెళ్లి ఒంటరిగా ఒక చెట్టు కింద కూర్చునేవారు. ఆ ఏకాంతంలో, ప్రకృతి నిశ్శబ్దంలో తమ హృదయాన్ని ప్రశ్నించుకునేవారు. అప్పుడు వారి లోపల నుండి ఒక స్వరం వినిపించేది ఇది కూడా గడిచిపోతుంది, ధైర్యంగా ఉండు అని. ఆ ధైర్యమే వారిని మళ్ళీ నిలబెట్టేది. హృదయానికి గాయపడటం తెలుసు, అలాగే ఆ గాయాన్ని మాన్పుకోవడం కూడా తెలుసు. ఖచ్చితంగా! ఒక సమాజం యంత్రంలా మారకూడదు అంటే అందులో మానవత్వం, అంటే హృదయం ఉండాలి. ఒక రాజకీయ నాయకుడు తన పథకాలను కేవలం ఓట్ల కోసం కాకుండా, పేదల ఆకలి తీర్చాలనే హృదయపూర్వక ఆలోచనతో చేస్తే ఆ దేశం సుభిక్షంగా ఉంటుంది. ఒక గురువు తన శిష్యులకు కేవలం మార్కుల కోసం కాకుండా, వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలనే మమకారంతో పాఠాలు చెబితే ఆ తరం అద్భుతంగా తయారవుతుంది. వేమన చెప్పినట్లు, మనసు నిర్మలమైతే మాటా నిర్మలమవుతుంది. నేటి సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసూయలకు కారణం మనం హృదయాన్ని మర్చిపోయి కేవలం స్వార్థపూరితమైన బుద్ధితో ఆలోచించడమే. హృదయం ఉన్నచోట కరుణ ఉంటుంది, కరుణ ఉన్నచోట శాంతి ఉంటుంది. మరి అంత గొప్పదైన హృదయ స్వరాన్ని వినడం ఎలా? అది మనతో మాట్లాడుతుందా? అంటే అవును, మాట్లాడుతుంది. కానీ అది వినాలంటే మనం కొంచెం సాధన చేయాలి. రోజుకు కనీసం అర గంట సేపు మొబైల్ ఫోన్, టీవీ, సోషల్ మీడియాకు దూరంగా ఉండండి. కేవలం మీతో మీరు గడపండి. ఆ నిశ్శబ్దంలోనే మీ హృదయం మెల్లగా గుసగుసలాడటం మొదలుపెడుతుంది. ఏదైనా పని చేస్తున్నప్పుడు మీ లోపల కలిగే అనుభూతిని గమనించండి. ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు మీకు ప్రశాంతంగా అనిపిస్తే అది హృదయానికి నచ్చినట్లు. ఒకవేళ లోపల ఏదో తెలియని భయం, ఆందోళన ఉంటే అది హృదయం మీకు ఇస్తున్న హెచ్చరిక. మిమ్మల్ని మీరు మోసం చేసుకోవద్దు. లోకం ఏమనుకుంటుందో అన్న భయాన్ని పక్కన పెట్టి, నాకు నిజంగా ఏం కావాలి? అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. మొదట వచ్చే సమాధానమే మీ హృదయ సత్యం. మన తెలుగు సంస్కృతిలో ఒక గొప్ప సంప్రదాయం ఉంది. "ఆచార్య దేవోభవ" అంటాం, కానీ అంతకంటే ముందే "నీకు నువ్వే గురువువు" అని కూడా చెబుతాం. ఆ గురువు మరెక్కడో లేడు, నీ గుండె గూటిలోనే కొలువై ఉన్నాడు. కాలం మారుతుంది, మనుషులు మారుతారు, పరిస్థితులు మారుతాయి. కానీ నీ హృదయం చెప్పే సత్యం మాత్రం ఎప్పటికీ మారదు. ఇకపై మీ జీవితంలో ఏ మలుపు వచ్చినా, ఏ పెద్ద నిర్ణయం తీసుకోవలసి వచ్చినా కళ్ళు మూసుకుని ఒక్కసారి మీ హృదయాన్ని అడగండి. ఆ లోపలి స్పందనను నమ్మండి. ఎందుకంటే, ప్రపంచం మొత్తాన్ని మీరు మోసం చేయవచ్చు కానీ, మీ హృదయాన్ని మాత్రం మోసం చేయలేరు. హృదయాన్ని నమ్మి నడిచే మనిషి ఎన్నటికీ ఓడిపోడు. ఎందుకంటే హృదయమే సత్యం, హృదయమే శివం, హృదయమే సుందరం!



డా .సూర్యదేవర రామకృష్ణ , 9490754169

## బంగారం కొనొద్దు.. పెట్రోల్ వాడొద్దు! భారత్ దివాళా తీయబోతుందా?

**భా**రతదేశ రాజకీయ యవనికపై ఒక విలక్షణమైన దృశ్యం ఆవిష్కృతమవుతోంది. సాధారణంగా ఏ దేశాధినేత అయినా తన ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయిఅని ఆశలు కల్పిస్తారు. కానీ, స్వతంత్ర భారత చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా, ఒక ప్రధానమంత్రి తన ప్రజలను ఉద్దేశించి అత్యంత బహిరంగంగా, స్పష్టంగా కష్టాలకు సిద్ధంగా ఉండండి అని పిలుపునివ్వడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రధాని నరేంద్ర మోడీ నోట వినిపిస్తున్న ఈ హెచ్చరికలు సగటు పౌరుడి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. బంగారం కొనవద్దు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఇంటి నుండే పని చేయండి, విదేశీ యాత్రలు మానుకోండి, పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించుకోండి. ఈ సూచనల వెనుక ఉన్న అసలు మతలబు ఏమిటి? ఇది దేశభక్తికి పిలుపా? లేక కునారిల్లుతున్న ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవడానికి ప్రజల మీద మోపుతున్న భారమా? విజయం సాధించిన నాయకుడు ప్రజలను త్యాగాలు చేయమని అడగడు ఓడిపోతున్న ఆర్థిక వ్యవస్థను కప్పిపుచ్చడానికి మాత్రమే అడుగుతాడు అన్న మేధావుల మాటలు ఇక్కడ అక్షర సత్యాలుగా కనిపిస్తున్నాయి. మోడీ ఈ సూచనలు చేయడానికి ముందు, మనం భారత ఆర్థిక ముఖచిత్రాన్ని ఒక్కసారి నిశితంగా గమనించాలి. ఏదో అంతా బాగుందని పైకి కనిపిస్తున్నా, లోలోపల సెగలు పుడుతున్నాయి. 2021లో దాదాపు వి642 బిలియన్లకు చేరిన మన విదేశీ మారక ద్రవ్య నిల్వలు (ఖ్రీశీతీవఞ =వంవతీజవం), ప్రస్తుతం వి615 బిలియన్ల వద్ద ఊగిసలాడుతున్నాయి. ఇది మెరుగుపడినట్లు భ్రమ కలిగిస్తున్నా, అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ పతనం అవుతుండటం ఆందోళనకరమైన విషయం. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక ముఖచిత్రం అత్యంత ఆందోళనకరమైన గణాంకాలను ఆవిష్కరిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోతూ, ప్రతి డాలర్‌కు ?95 దాటి సామాన్యుడి కొనుగోలు శక్తిని దెబ్బతీస్తోంది. దేశ ఆర్థిక పురోగతికి కొలమానమైన +ఱూ వృద్ధి రేటు కూడా ఆశించిన స్థాయిలో లేకపోగా, అంచనాల కంటే తక్కువగా 6.4 శాతానికే పరిమితమైంది. మరోవైపు, దేశంపై అప్పుల భారం మునుపెన్నడూ లేనంతగా ?174 లక్షల కోట్లకు చేరి ఆర్థిక స్థిరత్వాన్ని ప్రశ్నిస్తోంది. దీనికి తోడు, విదేశీ మారక ద్రవ్యంపై పెను ప్రభావం చూపుతున్న చమురు దిగుమతుల ఖర్చు ఏటా వి150 బిలియన్లు దాటిపోతుండటం వల్ల దేశ ఖజానాపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. ఇవన్నీ కలిసి భారత ఆర్థిక వ్యవస్థ ఒక క్లిష్టమైన మలుపులో ఉందనే సంకేతాలను ఇస్తున్నాయి. అత్యంత ప్రమాదకరమైన అంశం ఏమిటంటే, మన కరెంట్ అకౌంట్ లోటు (Current Account Deficit). ప్రస్తుతం ఇది GDPలో 1.2% ఉన్నా, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగితే ఇది 3% దాటే ప్రమాదం పొంచి ఉంది. అందుకే, పెట్రోల్ వాడకం తగ్గించండి అన్న ప్రధాని మాటల వెనుక దేశ ఆర్థిక రక్షణ కంటే, డాలర్ల నిల్వలు హరించుకుపోతాయన్న భయమే ఎక్కువగా కనిపిస్తోం ది. భారతీయులకు బంగారం అంటే కేవలం ఆభరణం కాదు, అదొక సెంటిమెంట్ ఒక ఆర్థిక భరోసా. ఏడాదికి 700 నుండి 800 టన్నుల బంగారాన్ని మనం దిగుమతి చేసుకుంటున్నాం. దీని కోసం మనం సుమారు వి45 బిలియన్ల విదేశీ మారక ద్రవ్యాన్ని వెచ్చిస్తున్నాం. మోడీ బంగారం కొనవద్దు అని హితవు పలుకుతున్నప్పుడు, అక్కడో విచిత్రమైన వైరుధ్యం కనిపిస్తోంది. ఒకవైపు ప్రజలను బంగారం కొనవద్దని చెబుతూనే, మరోవైపు భారత రిజర్వ్ బ్యాంక్ (RBI) ద్వారా ప్రభుత్వమే భారీగా బంగారాన్ని పోగేస్తోంది (2024లోనే దాదాపు 72 టన్నులు కొన్నారు). ఇది పక్కాగా ద్వంద్వ ప్రమాణం కాదా? ప్రజలు బంగారం ఎందుకు కొంటారు? రూపాయి విలువ పడిపోతుందన్న భయం, నిత్యావసర ధరలు పెరిగితే ఆదుకునేది బంగారమేనన్న నమ్మకం. ఈ భయాలను పోగొట్టాల్సిన ప్రభుత్వం, ప్రజలనే త్యాగాలు చేయమనడం ఎంతవరకు సమంజసం? ద్రవ్యోల్బణాన్ని అదుపులో పెట్టి ఉంటే, ప్రజలు తమ కష్టార్జితాన్ని బంగారంపై పెట్టాల్సిన అవసరమే ఉండేది కాదు.

IT **రంగంపై 'వర్క్ ఫ్రమ్ హోమ్' ఒత్తిడి: డాలర్ల రక్షణ కోసమేనా?:** భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి ఐటీ రంగం (IT Sector) ఇప్పుడు ప్రధాని ప్రయోగశాలగా మారింది. 50 లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తూ, వి245 బిలియన్ల ఎగుమతులతో దూసుకుపోతున్న ఈ రంగానికి »Work From Homeµ (WFH) చేయమని సూచించడం వెనుక భారీ వ్యూహం ఉంది. ఉద్యోగులు ఆఫీసులకు వెళ్లకపోతే పెట్రోల్ వాడకం తగ్గుతుంది, ఫలితంగా చమురు దిగుమతుల భారం తగ్గుతుంది. విదేశీ యాత్రలు తగ్గించడం ద్వారా సుమారు వి25 బిలియన్ల డాలర్ల వ్యయాన్ని అడ్డుకోవచ్చు. ప్రజలు తక్కువ ఖర్చు చేస్తే దిగుమతులు తగ్గుతాయి, తద్వారా వాణిజ్య లోటు (ఁతీఱంవ ఱవటఱఎఙ) అదుపులోకి వస్తుంది. కానీ, ప్రపంచమంతా ఆఫీసులకు రమ్మని పిలుస్తుంటే, మన దగ్గర మాత్రం ఇంట్లోనే ఉండమంటున్నారు. దీనివల్ల ఉద్యోగుల మానసిక ఆరోగ్యం, వృత్తిపరమైన ఎదుగుదల, టీమ్ వర్క్ దెబ్బతినే ప్రమాదం ఉంది. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల కెరీర్‌ను పణంగా పెట్టడం ఏ రకమైన రాజనీతి?

**రూపాయి పతనం: 10 ఏళ్ల ప్రయాణం.. 45% క్షీణత!:**

2014లో 'అచ్ఛే దిన్' వస్తాయని ఆశించినప్పుడు డాలర్‌తో రూపాయి విలువ ?60. పదేళ్ల బీజేపీ పాలన తర్వాత నేడు అది ?95కు చేరింది. అంటే దాదాపు 45% పతనం. విదేశీ యాత్రలు తగ్గించుకోమన్న పిలుపు, రూపాయి బలహీనతను పరోక్షంగా అంగీకరించడమే. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతుంటే, సామాన్యుడి కొనుగోలు శక్తి పడిపోతుంటే, స్వదేశీ మంత్రం జపించడం కేవలం వైఫల్యాల నుండి దృష్టి మళ్లించే ప్రయత్నంలా అనిపిస్తోంది.

**విస్మరించలేని ప్రశ్నలు.. సమాధానం లేని వాస్తవాలు!:**

ఒకవైపు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అని రొమ్ము విరుచుకుని చెబుతూనే, మరోవైపు కష్టాలకు సిద్ధంగా ఉండండి అని భయపెట్టడం అసంబద్ధంగా ఉంది. ఒక దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంటే, ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలి కానీ, త్యాగాలు చేయాల్సిన పరిస్థితి ఎందుకు వస్తుంది? అప్పుల ఊబి 2014లో 55 లక్షల కోట్లుగా ఉన్న కేంద్ర ప్రభుత్వ అప్పు, 2024 నాటికి 174 లక్షల కోట్లకు ఎలా చేరింది? 10 ఏళ్లలో మూడు రెట్లు పెరగడం అభివృద్ధికి నిదర్శనమా? చారిత్రక తప్పిదాలు నోట్ల రద్దు (Demonetization) వల్ల GDP 1.5% పడిపోయిందని IMF స్పష్టం చేసింది. ఆ దెబ్బ నుండి చిన్న వ్యాపారులు ఇప్పటికీ కోలుకోలేదు. అనాలోచితంగా అమలు చేసిన +ూ విధానం వల్ల ఉపాధి కల్పించే చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కుదేలయ్యాయి. అదానీ వివాదం, హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అంతర్జాతీయ పెట్టుబడిదారుల్లో భారత్ పట్ల నమ్మకం సడలింది.

**దేశం దివాళా దిశగా వెళ్తోందా?:** శ్రీలంక లేదా పాకిస్థాన్ వంటి అత్యవసర స్థితి మన దేశానికి రాలేదు అన్నది వాస్తవం. కానీ, అపాయం పొంచి లేదని చెప్పలేం. ఆర్థిక వేత్తలు దీన్ని "హ్రీశీష-ఎశీఱశీఅ ఖీఱంఎఝశ్రీ హ్‌తీవం" అని పిలుస్తున్నారు. అంటే దివాళా అనేది ఒక్కరోజులో జరగదు. నిరంతర రూపాయి పతనం, పెరుగుతున్న అప్పులు, నిరుద్యోగం వెరసి దేశాన్ని ఆ దిశగా నెమ్మదిగా నెట్టివేస్తున్నాయి. మోడీ హెచ్చరికలు ఈ చేదు నిజాన్ని మనకు ముందే పరిచయం చేస్తున్నాయి.

**నిజమైన పరిష్కారం ఏమిటి?:** ప్రజలను త్యాగాలు చేయండి అని కోరడం కంటే, ప్రభుత్వం తన విధానాలను సరిదిద్దుకోవాలి. తయారీ రంగం ను బలపరచాలి (మీఘఅబఢఘ్శిబతీఱఅస్త్ర) చైనా నుండి దిగుమతులపై ఆధారపడటం తగ్గించి, మేక్ ఇన్ ఇండియా ను అక్షరాలా అమలు చేయాలి. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి. GDPలో కనీసం 4% నిధులను ఈ రంగాలకు కేటాయించి మానవ వనరులను వృద్ధి చేయాలి. అప్పుల భారాన్ని తగ్గించి, పన్నుల సేకరణలో సామాన్యుడిపై భారం తగ్గించాలి.

**మేల్కోవాల్సింది పౌరులే!:** ప్రధాని మోడీ హెచ్చరికల వెనుక రాజకీయ వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. రేపు ఆర్థికంగా ఏదైనా విపత్తు సంభవిస్తే నేను ముందే హెచ్చరించాను కదా అని తప్పించుకునే వెసులుబాటు కోసం ఈ పునాది వేస్తున్నారు. కానీ, నిజమైన నాయకత్వం అంటే సమస్యను ప్రజల మీదకు నెట్టడం కాదు, సమస్యను మూలాల నుండి పరిష్కరించడం.

ప్రియమైన పాఠకులారా, ప్రభుత్వం చెప్పే దేశభక్తి సూత్రాల వెనుక ఉన్న ఆర్థిక వాస్తవాలను గమనించండి. పొదుపు చేయడం మీ వ్యక్తిగత అవసరం కోసం ఉండాలి కానీ, పాలకుల తప్పులను కప్పిపుచ్చడానికి కాదు. "అచ్ఛే దిన్" అన్న వాగ్దానానికి, "కష్టాలకు సిద్ధంగా ఉండండి" అన్న నేటి వాస్తవానికి మధ్య ఉన్న అగాధాన్ని గుర్తుంచుకోండి. ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం కోరడం మన హక్కు, బాధ్యత కూడా! నేడు మనం అప్రమత్తంగా లేకపోతే, రేపటి తరం అప్పుల భారంతో కుంగిపోయే ప్రమాదం ఉంది. ఆలోచించండి.. అడుగు వేయండి!

# గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 13:** పిపల్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని పిపల్ ట్రీ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణను పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు జాబ్ ఆఫర్ లెటర్లను ప్రదానం చేసినట్లు తెలిపారు. సంగారెడ్డి బ్రుందావన్ కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ ప్రవీణ్ ధూబే, కారిడార్ మేనేజర్ నాగరాజు, పిపల్ ట్రీ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్, ప్రాజెక్ట్ హెడ్ సురేష్ రెడ్డి, సెంటర్ హెడ్ నవీన్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి ఉద్యోగ అవకాశాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. శిక్షణార్థులకు సాంకేతిక మరియు ప్రాయోగిక నైపుణ్యాలను అందించిన ట్రైనర్లు ప్రశాంత్, హారికలను ప్రత్యేకంగా అభినందించారు. శిక్షణ పొందిన యువత తమ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. డెక్కన్ టోల్గేస్ ప్రైవేట్ లిమిటెడ్, సెకుర గ్రూప్ మరియు పిపల్ ట్రీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. త్వరలో కొత్త మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా బ్యాచ్ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పించబడతాయని, శిక్షణ అనంతరం ఉద్యోగ నియామకాల కోసం జాబ్ మేళా కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని,ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు, ఎస్సెస్సీ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో బ్రుందావన్ కాలనీ, సంగారెడ్డిలోని పిపల్ ట్రీ ఫౌండేషన్ కార్యాలయంలో 9701994913/ 6309417288 సంప్రదించవచ్చని తెలిపారు.



# కూకట్ పల్లి నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే మొదలుపెట్టాలి

### భువన విజయం షటిల్ గ్రౌండ్ మెయింటెనెన్స్ ను ప్రైవేట్ వ్యక్తుల నుంచి తీసుకొని జిహెచ్ఎంసి తీసుకోవాలి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్




**కూకట్ పల్లి, మే 13 (క్రైమ్ మిర్రర్) :** నియోజకవర్గ సమస్యల పరిష్కారార్థమై టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ బుధవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ను కలిశారు. సమస్యలపై విస్తృతంగా చర్చించారు. హౌసింగ్ బోర్డ్ నుండి హాఫీజ్పేట్ వెళ్లే రోడ్డు ను విస్తరించి కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, స్వాన్ లేక్ నాలా అసంపూర్తిగా ఉందని దాన్ని పూర్తి చేయాలని భువన విజయం షటిల్ గ్రౌండ్ మెయింటెనెన్స్ ను ప్రైవేట్ వ్యక్తుల నుంచి తీసుకొని జిహెచ్ఎంసి ఆధ్వర్యంలోని నిర్వహణ చేయాలని రమేష్ కమిషనర్ ను కోరారు. కెపిహెచ్బి కాలనీ పరిధిలోని ఎమినిటీస్ కోసం వదిలిన స్థలాలు అన్నిటికీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ కేపీహెచ్బీ కాలనీలో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ కు కమ్యూనిటీ హాల్ ను కేటాయించాలని రమేష్ వినతిపత్రంలో పేర్కొన్నారు. అల్లాపూర్ స్మశాన వాటిక మిగిలిపోయిన పనులు త్వరగా పూర్తిచేసిజూన్ 2న ప్రారంభించాలని సిఎంసి కమిషనర్ కు రమేష్ సూచించారు. ఆయా పనులు విషయమై ఆమె సానుకూలంగా స్పందించినట్లు రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాలి బాలాజీ, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పలు వివాహాలలో కుల్కచర్ల పి ఎస్ సి ఎస్ చైర్మన్ కనకం మొగులయ్య పరిగి బ్లాక్ బి అద్యక్షులు కర్రే భరత్ కుమార్ నాయకులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగని ఎల్లయ్య, వెంకటయ్య, దస్తయ్య, ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండలం అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, డప్పు శ్రీనివాస్, కొడుదూటి భాను, దొమ్మరమేష్, పోతగల్ల వెంకటయ్య, మేకుల బీమ్సేన్, దానగారి రాములు,నల్లమల రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595

### ప్రేమ పేరుతో మహిళా కానిస్టేబుల్ ను నమ్మించి

# మోసం చేసిన ఎస్సై సురేష్

### కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు

### ఎస్సైని సస్పెండ్ చేసి రిమాండ్ కు తరలించిన కూకట్ పల్లి పోలీసులు

**కూకట్ పల్లి, మే 13 (క్రైమ్ మిర్రర్) :** ప్రేమ పేరుతో మహిళా కానిస్టేబుల్ ను నమ్మించి మోసం చేసిన సంఘటనలో కూకట్ పల్లి పోలీసులు ఎస్సైని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన బుధవారం కూకట్ పల్లి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గతంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో సురేష్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో అదే స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ తో ప్రేమ పేరుతో వ్యవహారం నడిపి పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఆ సమయంలోనే సురేష్ ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి సన్నిహితంగా మెదిలాడు, కొంతకాలం తర్వాత సురేష్ ఉద్యోగరీత్యా మరొక ప్రాంతానికి బదిలీ అవడంతో మహిళా కానిస్టేబుల్ సురేష్ ను పెళ్లి చేసుకుందామని ఒత్తిడి చేయడంతో ఎస్సై మొఖం చాటేసాడు. వివాహం చేసుకోవాలని మహిళ కానిస్టేబుల్ ఒత్తిడి పెంచడంతో ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. చివరికి ఎస్సై మహిళా కానిస్టేబుల్ తో తెగేసి చెప్పడంతో ఇక్కడ బాధితురాలు మహిళా కానిస్టేబుల్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కొల్లూరు లో పనిచేస్తున్న ఎస్ఐ సురేష్ పై శాఖపరమైన చర్యల్లో భాగంగా సస్పెండ్ చేశారు. అనంతరం కూకట్ పల్లి పోలీసులు మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన ఆధారాలను పరిశీలించి బుధవారము సస్పెన్షన్ లో ఉన్న ఎస్సై సురేష్ ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.



## కేంద్ర మంత్రి గద్దె దిగాల్సిందే..

### బండి భగీరథ్‌ను జైలుకు పంపాల్సిందే

### కేంద్ర మంత్రి కుమారుడైతే రూల్స్ వర్తించవా? వెంటనే అరెస్ట్ చేయకుంటే ఆందోళనలు తప్పవు

### డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య

**బాలానగర్, మే 13 (క్రైమ్ మిర్రర్) :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో చట్టం తన పని తాను చేయకుండా అధికార అహంకారం అడ్డుపడుతోందని డివైఎఫ్ఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఈ కేసులో బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన యంత్రాంగం, నిందితుడిని అరెస్ట్ చేయకుండా కాలయాపన చేయడం వెనుక ఉన్న రాజకీయ ఒత్తిళ్లపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరగడం కంటే నిందితుడిని కాపాడే ప్రయత్నాలే ముమ్మరంగా సాగుతున్నాయని, చుట్టూ ఉన్న అధికార బలంతో కేసును ప్రభావితం చేసేలా బెదిరింపులు, సెటిల్మెంట్ ప్రయత్నాలు జరుగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఒకప్పుడు రాజకీయాల్లో నైతికతకు అత్యున్నత ప్రాధాన్యత ఉండేదని, చిన్న ఆరోపణ వచ్చినా పదవులకు రాజీనామా చేసి నిప్పులాంటి నిజాయితీని నిరూపించుకున్న నాయకులు ఉండేవారని, కానీ నేడు కేంద్ర మంత్రి హోదాలో ఉంటూ తన కుమారుడిపై వచ్చిన పోక్సో వంటి అత్యంత తీవ్రమైన ఆరోపణల విషయంలో బండి సంజయ్ మౌనం వహించడం, పదవిని అడ్డం పెట్టుకుని విచారణను నీరుగార్చే అవకాశం ఉండటం ప్రజాస్వామ్య పతనావస్థకు నిదర్శనమని చైతన్య ధ్వజమెత్తారు. ఆడబిడ్డల భద్రత గురించి దేశానికి నీతులు చెప్పే బీజేపీ నాయకత్వం, తమ సొంత నాయకుల ఇంట్లో జరుగుతున్న అకృత్యాలపై నోరు మెదపకపోవడం సిగ్గుచేటని, చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరన్న నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలంటే బండి సంజయ్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే నిందితుడిని కటకటాల్లోకి నెట్టి, బాధిత కుటుంబానికి గట్టి భద్రత కల్పించి, స్వతంత్ర దర్యాప్తు ద్వారా బాధితులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## కార్మికులకు సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుంటా

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, మే 13 (క్రైమ్ మిర్రర్) :** మేడ్చల్ నియోజకవర్గంలోని పూడూరు లో" శివం అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా డీసీఎం డ్రైవర్ గా పని చేస్తున్నాడు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఓనర్ యాదగిరి, డ్రైవర్ శివం నీ డ్యూటీ లో నుంచి తీసివేయడం జరిగింది. డీసీఎం ఓనర్ యాదగిరి, ఒక నెల వేతనం మొత్తం 16000/- వేల రూపాయలు డ్రైవర్ కి ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకుండా డ్రైవర్ శివం ని ఇబ్బంది పెడుతూ ఇవ్వాల్సిన వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ అతని పంపించేవాడు. అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ శివం కి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవి హుటాహుటిన డీసీఎం ఓనర్ యాదగిరి దగ్గరికి వెళ్లి అతని తో మాట్లాడి శివం కి రావలసిన వేతనం గురించి వివరించారు. ఒక నెల వేత్తనం మొత్తం 16000/- వేల రూపాయలు, డ్రైవర్ శివం ఇప్పించాడు. డ్రైవర్ శివం, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.




## అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు(ఎం),మే13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ బుధవారం రోజు ఉదయం అరుణాచలంలో ప్రధాన దేవుడిని అరుణాచలేశ్వర స్వామి వారిని తన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.



# తెలంగాణ ఐసెట్-2026 తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా పూర్తి.. 90 శాతానికి పైగా హాజరు!

తెలంగాణ ఐసెట్--2026 తొలి రోజు పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తయ్యాయని కన్వీనర్ ఆచార్య అల్వాల రవి తెలిపారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షలకు విద్యార్థులు భారీగా హాజరయ్యారు. పరీక్షల నిర్వహణ కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఉదయం జరిగిన తొలి సెషన్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రం సెట్ కోడ్ 'ఏ'ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి విడుదల చేశారు. పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల్లో పర్యవేక్షణ చేపట్టినట్లు చెప్పారు. ప్రతి విశ్వవిద్యాలయానికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించడం ద్వారా సమన్వయం మెరుగుపడటంతో పాటు, పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం కూడా పెరిగిందన్నారు. ఉదయం సెషన్‌కు మొత్తం 18,783 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, అందులో 16,965 మంది పరీక్ష రాశారు. 1,818 మంది గైర్హాజరయ్యారు. దీంతో హాజరు శాతం 90.3గా నమోదైంది. ఈ సెషన్ పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 69 కేంద్రాల్లో నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం జరిగిన రెండో సెషన్‌కు మొత్తం 18,712 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. వారిలో 17,122 మంది హాజరై పరీక్ష రాశారు. 1,590 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఈ సెషన్‌లో హాజరు శాతం 91.5గా నమోదైంది. రెండు సెషన్‌లను కలిపి తొలి రోజు మొత్తం 37,495 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 34,087 మంది పరీక్షలకు హాజరయ్యారని కన్వీనర్ తెలిపారు. మొత్తం హాజరు శాతం 90.09గా నమోదైంది. అలాగే 3,487 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు. రెండో సెషన్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రం సెట్ కోడ్ 'ఈ'ను తెలంగాణ ఐసెట్--2026 ఛైర్మన్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా ఆల్తాఫ్ హుస్సేన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాలా పురుషోత్తం, సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాల పర్యవేక్షణ, బయోమెట్రిక్ ధృవీకరణ, ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు కూడా సమయానికి కేంద్రాలకు చేరుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయడంతో ఎక్కడా ఇబ్బందులు తలెత్తలేదన్నారు. మొత్తం మీద తెలంగాణ ఐసెట్--2026 తొలి రోజు పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు.






## నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం

### లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, మే 13 (క్రైమ్ మిర్రర్) :** ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం అని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కి చెందిన సయ్య సుల్తానా, అబ్దుల్ ఖదీర్ రూ. 60,000 రూపాయల చెక్కు, బాలానగర్ డివిజన్ కి చెందిన సిహెచ్ మాణిక్యం, సిహెచ్ వెంకటేష్ కి రూ. 40,000/-చెక్కులు మంజూరైనవి. ఇట్టి చెక్కులు కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్, కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తు చేసుకోగ రూ. 1,00,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీ హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, లక్ష్మణ్ గౌడ్, రామ్ మోహన్ రావు, రంగమోహన్, గోపాల్ చౌదరి, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## భట్రాజు కులస్తులకు లభించిన అరుదైన గౌరవం

### సంఘం ఫెడరేషన్ ఛైర్మన్ బాలరాజుకు శుభాకాంక్షల వెల్లువ




**కూకట్ పల్లి ,మే 13 (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన వివిధ ఫెడరేషన్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్ పర్సన్ల జాబితాలో మా భట్రాజు సంఘ ఫెడరేషన్ ఛైర్మన్‌గా చక్రహరి బాలరాజు నియమితులవడం తమ కులస్తులకు లభించిన అరుదైన గౌరవమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, ప్రతికంఠం పూర్ణచందర్ రాజులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సంతోష్ నగర్‌లో గల ఆయన నివాసంలో వారి ఆధ్వర్యంలో రాష్ట్ర భవన నిర్మాణ గౌరవ ఛైర్మన్ కూరపాటి భూపతి రాజు సారథ్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు, వివిధ జిల్లా అధ్యక్షుల సమక్షంలో ఛైర్మన్‌గా నియమితులైన చక్రహరి బాలరాజును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానిస్తూ అభినందనలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, ప్రతికంఠం పూర్ణచందర్ రాజులు మాట్లాడుతూ మీరు మన కుల ఫెడరేషన్ ఛైర్మన్‌గా నియామకం కావడం శుభ పరిణామమని, యావత్ తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘ సభ్యులను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలను మంజూరు చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. తమ భట్రాజు కులానికి గొప్ప గుర్తింపు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్‌లకు వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కలిసిన వారిలో మేడ్చల్ జిల్లా (పడమర) శాఖ అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు, రంగారెడ్డి జిల్లా (తూర్పు) శాఖ అధ్యక్షులు బొల్లేపల్లి జగన్ మోహన్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బిరుదరాజు రాజేందర్ రాజు, సంఘ నాయకులు దేవరాజు విక్రమ్ వర్ధన్ రాజులు కలిసిన వారిలో ఉన్నారు.

## పదవ తరగతిలో మొదటి స్థానం సాధించి విద్యార్థికి సన్మానం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో చదివిన విద్యార్థి బత్తుల శశాంక్ తండ్రి బత్తుల చిన్న మల్లయ్య పదవ తరగతిలో 561 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. వారికి నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం చేతుల మీదుగా మెమోటో ఇచ్చి సన్మానం చేసినారు . మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదివిన విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజనం విద్యార్థులకు విటమిన్ సంబంధించిన స్నాక్స్ రాగిజావ విద్యలో కాకుండా క్రీడారంగంలోనూ ఈ ప్రభుత్వం చేయూతనిస్తుంది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటశీ వెంకటేశం , ఎంఈఓ సైదా నాయక్ విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణకారులు, అనుబంధ కార్మికుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

### తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రధాని మోదీ ప్రకటనతో, సంప్రదాయ వృత్తిగా బంగారు ఆభరణాల తయారీలో నిమగ్నమై ఉన్న స్వర్ణకారులు మరియు వారికి అనుబంధంగా పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ తెలిపారు. బంగారం ధరల పెరుగుదల, ముడి పదార్థాల ఖర్చుల భారము, పనుల కొరత, ఆధునిక యంత్రాల వినియోగం పెరగడం, మార్కెట్‌లో పోటీ అధికమవడం వంటి కారణాలతో స్వర్ణకారులు మరియు అనుబంధ కార్మికుల ఉపాధి తీవ్రంగా దెబ్బతిన్నదన్నారు. ఈ పరిస్థితుల వల్ల వారి కుటుంబాలు విద్య, వైద్యం, గృహ అవసరాలు మరియు రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ బంగారం కొనుగోలు పై చేసిన ప్రకటన నేపథ్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపట్టి స్వర్ణకారులు, పాలిషింగ్ కార్మికులు, రత్నాల అమరిక కార్మికులు, డిజైన్ కార్మికులు మరియు ఇతర అనుబంధ వృత్తిదారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

**ప్రభుత్వాలు చేపట్టవలసిన ముఖ్య చర్యలు:**

ప్రత్యేక ఆర్థిక సహాయ ప్యాకేజీ ప్రకటించాలి. తక్కువ వడ్డీ రుణాలు మరియు సబ్సిడీలు అందించాలి. కుటుంబాలకు ఆరోగ్య బీమా మరియు క్యాష్‌లెస్ వైద్య సేవలు కల్పించాలి. పిల్లలకు విద్యా సహాయం, స్కాలర్‌షిప్‌లు అందించాలి. వృద్ధులకు నెలసరి పెన్షన్ మంజూరు చేయాలి. నైపుణ్యాభివృద్ధి మరియు ఆధునిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. సంప్రదాయ స్వర్ణకార వృత్తి పరిరక్షణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. స్వర్ణకారులు మరియు అనుబంధ కార్మికులు దేశ సంపద సృష్టిలో, ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమం కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని కూనూరు సంజయ్ దాస్ గౌడ్ కోరారు. వారి కుటుంబాల ఆర్థిక స్థిరత్వం మరియు భవిష్యత్తు భద్రతను కాపాడడం ప్రభుత్వాల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి ఇరవై ఏళ్ల కఠిన కారాగార శిక్ష




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 13:** సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి సంగారెడ్డి ప్రత్యేక పోక్సో న్యాయస్థానం ఇరవై సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ మేరకు ప్రత్యేక పోక్సో న్యాయమూర్తి ఆర్. శ్రీలేఖ బుధవారం తీర్పు వెలువరించారు. పోలీసుల వివరాల ప్రకారం, క్రైమ్ నంబర్ 28 / 2023 కేసులో నిందితుడు ఎరిగడిన్ల వడ్డె యాదగిరి, రాజంపేట, సంగారెడ్డి నివాసి. నిందితుడిపై గృహ ప్రవేశం, దాడి, మైనర్ బాలికపై అత్యాచారం, పోక్సో చట్టం మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు అయ్యాయి. విచారణ అనంతరం నిందితుడిని దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం ఇరవై సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని ఆదేశించింది. ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు చేసి, పటిష్టమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించడంతో నిందితుడికి శిక్ష పడినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. కేసును సమర్థవంతంగా నడిపించిన ప్రత్యేక ప్రజా అభియోజకుడు బి. సూర్ రెడ్డి, భరోసా లీగల్ కౌన్సిలర్ ఎస్. అపర్ణ, అప్పటి డిఎస్పీ బి. రవీంద్ర రెడ్డి, ప్రస్తుత సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. రామనాయుడు, సీడీవో హెడ్ కానిస్టేబుల్ పి. రాజు, ప్రత్యేక పోక్సో కోర్టు లైజనింగ్ అధికారి బి. శంకర్, జిల్లా లైజనింగ్ అధికారి కె. సత్యనారాయణలను ఎస్పీ అభినందించారు.

## శ్రీరాంనగర్ కాలనీలో అగ్నిప్రమాదం.. అప్రమత్తమైన ఫైర్ సిబ్బంది




**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** మణికొండ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ త్రివేణి స్కూల్ సమీపంలోని ఖాళీ ఓపెన్ ప్లాట్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చెత్తకు నిప్పంటించడంతో భారీగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించి పక్కనే ఉన్న అపార్ట్మెంట్ వైపు దూసుకెళ్లడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. సమయానికి స్పందించిన ఫైర్ సిబ్బంది కారణంగా పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటన సమాచారం అందుకున్న మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రజలు భయపడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, అగ్నిప్రమాదాల నివారణపై జాగ్రత్తలుపాటించాలని అవగాహనకల్పించారు. కాలనీల్లో ఖాళీ స్థలాల్లో చెత్తకు నిప్పంటించడం వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఖాళీ ప్రదేశాల పర్యవేక్షణ పెంచి చర్యలు తీసుకో వాలని ప్రజలు కోరుతున్నారు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్ , కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆతక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# వ్యక్తిగత విషయాలు కాదు... ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

- ఆరు గ్యారెంటీల అమలు దాఖలాలు ఏవీ..?
- గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి..
- ప్రజా సమస్యలు మరచి వ్యక్తిగత విషయాలపై బిఆర్ఎస్ ఫోకస్
- బీఆర్ఎస్ నాయకుల తీరుపై భాజపా ఫైర్
- బీఆర్ఎస్ నాయకులు ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పోరాడాలి
- పాలకీడు మండల బిజెపి అధ్యక్షుడు నరి నాయక్



**క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్(పాలకీడు):** బిఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత విషయాలు కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని పాలకీడు మండల బిజెపి అధ్యక్షుడు నరి నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిన్న మొన్న జరిగినటువంటి సంఘటనలలో తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం గా చెప్పుకునే బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీ విషయంలో జోక్యం చేసుకొని విమర్శలు చేయడం అనేది జరుగుతుంది,ఈ విషయాన్ని భారతీయ జనతా పార్టీ ఖండిస్తున్నదని,ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో ఏ విషయాలు జరగనట్టు ఆ విషయాలు మాకు పట్టనట్టుగా ఉండేటటువంటి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఇచ్చినటువంటి హామీలలో, మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలలో ఒకటి కూడా సరిగ్గా అమలు చేయనటువంటి కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేయని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు ,హనీ ట్రాప్ జరిగినటువంటి బండి భగీరథ విషయంలో ఎక్కడలేని ఆసక్తి కనబరిచి విమర్శలు చేయడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ పార్టీ చీఫ్ రెండు సంవత్సరాల నుంచి ఫామ్ హౌస్ లో పడుకొని నిన్న లేచి మీటింగ్ పెట్టడం ద్వారా బిఆర్ఎస్ పార్టీ వారికి ఎక్కడలేని జోష్ వచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారన్నారు. వీరికి వ్యక్తిగత విషయాల్లో ఉన్నటువంటి ఆసక్తి ప్రజల యొక్క సమస్యలను తీర్చటంలో లేక పూర్తిగా విఫలమైనటువంటి బిఆర్ఎస్ పార్టీ వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకొని ఏదో సాధించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు.దీనిని భారతీయ జనతా పార్టీ పూర్తిగా ఖండిస్తుంది. బిఆర్ఎస్ పార్టీ వారు ఈ ఆసక్తిని ప్రజల సమస్యలు తీర్చడంలో కేంద్రీకరిస్తే బాగుంటుందని మేము సూచన చేస్తున్నాం. అది ఏ విధంగా అంటే కాంగ్రెస్ పార్టీ వారు ఇచ్చినటువంటి ఇందిరమ్మ గృహాల విషయంలో పాలకవీడు మండలంలో జరుగుతున్న అవకతవకలు పట్టింపు ఉండదు. ధాన్యం కొనుగోలు సెంటర్లు (ఐకెపి )సెంటర్ల విషయంలో పట్టింపు ఉండదు, ఎండాకాలంలో పశువులకు మేత, ప్రజలకు మంచినీటి ఎద్దడి విషయాల్లో పట్టింపు ఉండదు, రైతులకు ఇచ్చేటటువంటి, ఇస్తామని హామీ ఇచ్చినటువంటి రైతు భరోసా నిధులు ఇవ్వటం పైన పోరాటం చేసేది లేదు అన్నారు. ఈ విషయాల్లో పోరాటం చేయని బిఆర్ఎస్ పార్టీకి భారతీయ జనతా పార్టీలోని బండి భగీరథ విషయంలో వ్యక్తిగతమైన విషయం మీద దృష్టి కేంద్రీకరించడం శోచనీయం .ఇకనైనా మేల్కొని బిఆర్ఎస్ పార్టీ వారు ప్రజలకు ఉపయోగపడే విషయాలలో దృష్టి కేంద్రీకరించడం మంచిదని సూచించారు.ఈ సమావేశంలో పాలకవీడు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సూరోజు ఉపేంద్ర చారి, పాలక వీడు గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## పిసిసి మెంబర్ రితిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: పేద ప్రజల సొత్తింటి కల నెరవేట్ చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తనయుడు పిసిసి మెంబర్ రితిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కుల్కచర్ల మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని చెల్లాపూర్ కుసుమసముద్రం గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను వారు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని సంక్షేమ పథకాలలో భాగంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు ఇచ్చి ఆదుకున్నారని వారు గుర్తు చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి డబల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి మోసం చేసిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాకంచెర్ల పెంటయ్య, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి అయూబ్, పీరంపల్లి సర్పంచ్ గడ్డం వెంకటయ్య, ఇప్పాయిపల్లి సర్పంచ్ ఎర్రం పోటి మల్లేష్, ఘనపూర్ సర్పంచ్ రవిందర్ నాయక్, కుల్కచర్ల మాజీ ఎంపీటీసీ ఆనందం, ఇప్పాయిపల్లి ఉపసర్పంచ్ వడ్డే వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ నీల రాఘవేందర్, చల్లాపూర్ గ్రామ ఉపసర్పంచ్, బొమ్మిరెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లమల మొగులయ్య, లింగంపల్లి వెంకటయ్య, దానగారి రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు,

# బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

## నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపీ పదవికి రాజీనామా చేయాలి

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య డిమాండ్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పోక్సో, అత్యాచార ఆరోపణల కేసులో పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం తీవ్రమైన అనుమానాలకు తావిస్తోందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే కేసులో సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి ఉంటే పోలీసులు గంటల్లోనే అరెస్టు చేసి ఉండేవారని, అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో చట్టం అమలు విషయంలో వివక్ష స్పష్టంగా కనిపిస్తోందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికను వేధించడం, బలవంతంగా మద్యం తాగించి అత్యాచారం చేసినట్టు నమోదైన ఆరోపణలు అత్యంత ఘోరమైనవని పేర్కొన్నారు. ఇలాంటి కేసులో నిందితుడిని కాపాడే విధంగా వ్యవహరించడం సమాజానికి ప్రమాదకర సంకేతమన్నారు. గతంలో కూడా విద్యాసంస్థల్లో ర్యాగింగ్, విద్యార్థులపై దాడులు, దౌర్జన్యాలకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం పాలకుల ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు.దేశం, ధర్మం, సంస్కృతి పేరుతో ప్రతిరోజూ ఉపన్యాసాలు ఇచ్చే బీజేపీ నాయకులు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మహిళల భద్రత, బాలికల రక్షణపై పెద్ద పెద్ద మాటలు చెప్పే నాయకులు, తమ పార్టీకి చెందిన వారిపై ఆరోపణలు వచ్చినప్పుడు నోరు మూసుకోవడం రాజకీయ కపటత్వమని విమర్శించారు.ప్రజా ప్రతినిధులకు ఒక న్యాయం, పేద ప్రజలకు మరో న్యాయం అమలవుతోందా అని ప్రశ్నించిన ఆయన, రాజ్యాంగబద్ధ సంస్థలను రాజకీయ ప్రభావంతో నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి దేశ ప్రజలను ఆందోళనకు గురిచేస్తోందన్నారు. బాధిత కుటుంబానికి డబ్బులు ఎందుకు చెల్లించారో బీజేపీ నాయకులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. తప్పు చేయనప్పుడు రాజీ ప్రయత్నాలు ఎందుకు జరిగాయో సమాధానం చెప్పాలన్నారు.ఇటువంటి ఘటనలు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో జరిగితే వీధుల్లోకి వచ్చి నిరసనలు చేసే బీజేపీ మహిళా సంఘాల నాయకులు, ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఘటనపై వేగంగా స్పందించి సమగ్ర విచారణ జరపకపోవడం దురదృష్టకరమన్నారు.తక్షణమే బండి భగీరథను అరెస్టు చేసి, కేసుపై పారదర్శకంగా సమగ్ర విచారణ జరపాలని, బాధ్యులపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు, మహిళా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# పేదింటి బిడ్డకు నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగం

## స్టేట్ 7వ ర్యాంక్.. జోనల్ ఫస్ట్‌తో ప్రమీల విజయం

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :మిర్యాలగూడకు చెందిన ఓ సాధారణ కుటుంబ మహిళ కష్టపడి చదివి నర్సింగ్ ఆఫీసర్‌గా ఎంపికై అందరి ప్రశంసలు అందుకుంటోంది. పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన పగిడిమర్రి ప్రమీల రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంక్, ఐదో జోన్‌లో ఫస్ట్ ర్యాంక్ సాధించి నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాన్ని పొందారు.వరల్డ్ నర్సింగ్ డే సందర్భంగా హైదరాబాద్‌లో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు స్వీకరించారు. అనంతరం ప్రమీల మాట్లాడుతూ.. భర్త సైదులు ఇచ్చిన ప్రోత్సాహమే తన విజయానికి కారణమని తెలిపారు. కష్టపడి చదివి మంచి ర్యాంక్ సాధించడం ఆనందంగా ఉందన్నారు.తనకు నల్గొండ మెడికల్ కాలేజీలో పోస్టింగ్ రావడం మరింత సంతోషంగా ఉందని చెప్పారు. అక్కడికి వచ్చే పేద రోగులకు సేవ చేయడం ద్వారా జీవితానికి నిజమైన సంతృప్తి లభిస్తుందని ప్రమీల అన్నారు.





# బండి భగీరథ్ ను తక్షణమే అరెస్ట్ చేయాలి

- పాలకీడు లో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో
- కేంద్ర మంత్రి బండి సంజయ్, భగీరథ్ లకు వ్యతిరేకంగా నినాదాలు.. చిత్ర పటాల దహనం
- బాధితురాలికి న్యాయం చేయాలి
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన బండి సాయి భగీరథ్ను తక్షణమే అరెస్టు చేయాలని కేంద్ర సహాయక మంత్రి కొడుకు మైనర్ అమ్మాయిని అత్యాచారం చేసి పారిపోవడమనేది చాలా సిగ్గుచేటు అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. బుదవారం పాలకీడు మండల బండి భగీరథ చిత్రపటాలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడే అత్యాచారాలకు పాల్పడుతుంటే సామాన్యులు వాళ్ల బాధను ఇక ఎవరికి చెప్పుకుంటారు అని వాపోయారు. సొంత కొడుకుని అదుపులో పెట్టుకొని బండి సంజయ్ ఈ దేశ ప్రజల స్థితిగతులు నీకు ఎం అర్ధమవుతాయని అన్నారు. కేంద్రమంత్రి కొడుకే ఐదు రోజుల నుండి కనబడటం లేదు అంటే సామాన్యుల పిల్లలు కనపడకుండా పోతే ఎన్ని నెలలకు ఎన్ని సంవత్సరాలకు దొరుకుతారనేది ఒక్కసారి ఈ రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి అని అన్నారు. రెండు జాతీయ పార్టీలు కలిసి పనిచేయడం కేవలం తెలంగాణ రాష్టం లొనే నిరూపితమవుతుందని బండి సంజయ్ కొడుకు బండి భగీరదని అరెస్ట్ చేయకపోవడానికి కారణాలే ఈ రెండు జాతీయ పార్టీల కలయికని అన్నారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బండి భగీరథుని ఎక్కడ ఉన్నా సరే వెంటనే అరెస్టు చేసి జైలుకు తోలాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద నాగయ్య,వెంక రెడ్డి, మరియదాసు,వెంకన్న,నాగేష్ క్రాంతి ,వీరబాబు,సిద్దు,రవి వెంకటి అశోక్ ,సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడు శేషారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 13 (క్రైమ్ మిర్రర్) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు శేషారెడ్డిని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. రుద్ర అశోక్. వేణు యాదవ్. పాపిరెడ్డి. సాయిలు యాదవ్. రాయి విగ్నేష్. మైలారం రాజు. సాయి నరసింహ. పాల్గొన్నారులి

# మిర్యాలగూడలో నిలిచిపోయిన చెన్నై ఎక్స్‌ప్రెస్

## విద్యుత్ సరఫరా అంతరాయం.. గంటపాటు స్టేషన్‌లోనే రైలు



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 13: సికింద్రాబాద్ నుంచి చెన్నై వెళ్లే చెన్నై ఎక్స్‌ప్రెస్ బుధవారం రాత్రి మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయింది. రాత్రి సుమారు 7.30 గంటలకు స్టేషన్‌కు చేరుకున్న రైలుకు విద్యుత్ సరఫరాలో సాంకేతిక సమస్య తలెత్తడంతో దాదాపు గంటపాటు అక్కడే నిలిపివేశారు.ఎండాకాలం నేపథ్యంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో రైలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. రైలులో విద్యుత్ సరఫరా అంతరాయం కారణంగా ఫ్యాన్లు, ఇతర సదుపాయాలు సరిగా పనిచేయక ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు.సమస్యను గుర్తించిన రైల్వే సిబ్బంది వెంటనే మరమ్మతు పనులు చేపట్టి సాంకేతిక లోపాన్ని సరిచేసేందుకు చర్యలు చేపట్టారు.

# ధాన్యం మొక్కజొన్న కొనుగోళ్లు జాప్యంతో గోస పడుతున్న రైతులు

**కొనుగోళ్లు తీరుతెన్నుల కు మంత్రులు భాధ్యత వహించాలి..తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా లో ముచ్చటగా ముగ్గురు మంత్రులు ఉన్న మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లు రైతులకు గోస తప్పడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం లాలా పురం కొనుగోలు కేంద్రం లో రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ మంత్రులు శాసన సభ్యులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు కానీ, ధాన్యం మొక్కజొన్న అమ్ము కోలేక రైతులు పడుతున్న గోస ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. లాలా పురం నుంచి ఒక గింజ కూడా కొనుగోలు జరగలేదు అన్నారు రైస్ మిల్లులు వద్దకు వెళ్ళి మాట్లాడుకుని క్వింటాళ్ల కు పది కేజీల పైన తరుగు కట్టింగ్ కు అంగీకారం తెలిపిన రైతులు నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు జరుగుతుంది అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు జాప్యం కు ఇతర సమస్యలు కు కలెక్టర్లు భాధ్యత వహించాల్సి ఉంటుంది అని అంటున్నారు కానీ ఖమ్మం జిల్లా లో మొక్కజొన్న ధాన్యం రైతుల గోసకు ముగ్గురు మంత్రులు భాధ్యత వహించాలి ఉంటుంది అన్నారు. మిల్లర్లు లారీ యాజమానులు దయ పై ఆధారపడి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ప్రభుత్వ సంస్థలకు అమ్ముకునే స్థితికి దిగజారింది అన్నారు. వంద క్వింటాళ్ల ధాన్యం పండించిన రైతు పది క్వింటాళ్ల కట్టింగ్ క్రింద రైతు మిల్లులు కు ఇస్తే 23690 నష్టం వాటిల్లింది అని లారీలు కు బస్తాకు అదనపు చార్జీలు వెయిటింగ్ చార్జీ చెల్లించాల్సి వస్తుంది అని అన్నారు తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు మొక్కజొన్న అదనపు చార్జీలు లేకుండా లారీలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతులు ఆందోళన సమాచారం తెలుసుకున్న సివిల్ సప్లయ్ డియం కొణిజర్ల తహశీల్దార్ అరుణ వ్యవసాయ అధికారి తోపాటు ఇతర అధికారులు లాలా పురం కొనుగోలు కేంద్రం కు చేరుకుని కట్టాలు వేసిన బస్తాలు గురువారం నుంచి రైస్ మిల్లులకు తరలించే ఏర్పాటు చేశాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు చింత నిప్పు చలపతిరావు సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య రైతు సంఘం నాయకులు మండవ బ్రహమేశ్వరావు బాబు ప్రభాకర్ రహిమ్, ప్రసాద్ భూషణం పురుషోత్తం సోందు తదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యా నివారణకై యువత సహకరించాలి --- సిఐ రాఘవేందర్ రెడ్డి

**రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు అవగాహ కల్పించిన పోలీసులు**

**డ్రాక్స్,గంజాయిని విక్రయించేవారిపై కఠిన చర్యలు తప్పవు...!**

**మహేశ్వరం ప్రతినిధి(ప్రభాత సూర్య):** మహేశ్వరం మండల కేంద్రంలో బుధవారం మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణ, అక్రమ గంజాయి రవాణా, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఐ తెలిపారు. ఈ సదస్సులో సీఐ మాట్లాడుతూ.. గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. అక్రమంగా గంజాయి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు.ఇటీవల ఇతర రాష్ట్రాల నుంచి జీవనోపాధి కోసం వచ్చిన కొందరు వ్యక్తులు సరైన గుర్తింపు కార్డులు లేకుండా సంచరిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. నేపాల్ గ్యాంగ్ తరహా సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆధార్, గుర్తింపు పత్రాలు లేని అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని చెప్పారు. సరైన ఆధారాలు చూపించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎస్సైలు రాఘవేందర్, ధనుంజయ్, ప్రసాద్, పోలీస్ సిబ్బంది, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు టియుడబ్ల్యూజే (ఐజేయు) తోనే సాధ్యం..



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** జర్నలిస్టుల సమస్యలు టియుడబ్ల్యూజే (ఐజేయు) సంఘం వల్లే పరిష్కారం అవుతాయని జర్నలిస్టులంతా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) లో సభ్యత్వం తీసుకోవాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం జరిగిన యూనియన్ మండల శాఖ సర్వసభ్య సమావేశం మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా క్లబ్ కార్యదర్శి పెద్ది నరేందర్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం నుండి మండల కేంద్రాల వరకు పనిచేసే జర్నలిస్టులకు అధిక సంఖ్యలో అక్రిడియేషన్ కార్డుల మంజూరుకు ఎనలేని కృషి చేసిన సంఘం టీయుడబ్ల్యూజే (ఐజెయు) అని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం సంబంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో యూనియన్ నాయకులు మంతనాలు జరుపుతున్నారని, త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరవుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం సమస్యల పరిష్కారంలో తమ యూనియన్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులందరూ సభ్యత్వాలను స్వీకరించాలని బయన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు మెండే వెంకన్న, పోకల కరుణాకర్, కోశాధికారి చెరిపల్లి శ్రీనివాసులు, నాయకులు మిరియాల ప్రకాష్, ఏళ్ల వెంకన్న, కూనూరు మధు, అమరోజు వెంకన్న, జిట్ట మల్లేష్, సురేపల్లి సూర్యనారాయణ, పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు..

## బంగారం, వెండిలపై కస్టమ్స్ డ్యూటీ పెంపి

**6నుంచి 15 శాతానికి పెంచిన కేంద్రం**

న్యూఢిల్లీ: బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తాజాగా పెంచింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను 5 శాతానికి పెంచింది. దీంతో, మొత్తం దిగుమతుల సుంకం 15 శాతానికి చేరింది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 95.75కి పతనమైన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచింది. బంగారం వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. వెండి వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశీయ అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇక ఈక్విటీ మార్కెట్‌లో రాబడులు మందగించిన నేపథ్యంలో గతేడాది భారత్‌లో బంగారానికి డిమాండ్ పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఆధారిత ఎక్స్‌చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 186 శాతం మేర పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నందున కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండి దిగుమతుల కట్టడి కోసం ఇటీవల ప్రభుత్వం 3 శాతం ఐజీఎస్టీ విధించింది.

# మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనల తనిఖీలు..!

**మాదక ద్రవ్యా నివారణకై యువత సహకరించాలి -సిఐ రాఘవేందర్ రెడ్డి**

**రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు అవగాహ కల్పించిన పోలీసులు**

**డ్రాక్స్,గంజాయిని విక్రయించేవారిపై కఠిన చర్యలు తప్పవు -సి ఐ ఎచ్చరిక**



**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండల కేంద్రంలో బుధవారం మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణ, అక్రమ గంజాయి రవాణా, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఐ తెలిపారు. ఈ సదస్సులో సీఐ మాట్లాడుతూ.. గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. అక్రమంగా గంజాయి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు.ఇటీవల ఇతర రాష్ట్రాల నుంచి జీవనోపాధి కోసం వచ్చిన కొందరు వ్యక్తులు సరైన గుర్తింపు కార్డులు లేకుండా సంచరిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. నేపాల్ గ్యాంగ్ తరహా సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆధార్, గుర్తింపు పత్రాలు లేని అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని చెప్పారు. సరైన ఆధారాలు చూపించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎస్సైలు రాఘవేందర్, ధనుంజయ్, ప్రసాద్, పోలీస్ సిబ్బంది, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల తోడ్పాటు అవసరం

**చేరికలు పెంచేందుకు కలిసి పనిచేద్దాం: ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి**





**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 13:** స్థానిక కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. భీమార్జునరెడ్డి కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా బుధవారం కళాశాలలో "పూర్వ విద్యార్థుల విజయాలు..ప్రజాప్రతినిధులతో ఇంటరాక్షన్" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న మౌలిక వసతులు, ఆధునిక ప్రయోగశాలలు, అధ్యాపక బృందం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి ప్రభుత్వ కళాశాలల్లో చేరికలు పెంచేందుకు అందరూ సహకరించాలని కోరారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు కేంద్రాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, నూకల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని హామీ ఇచ్చారు.మిర్యాలగూడ పట్టణ కౌన్సిలర్ నూకల కవితా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. మరో కౌన్సిలర్ ఎ. అశోక్ మాట్లాడుతూ కెఎన్ఎం కళాశాలకు గొప్ప చరిత్ర ఉందని, ఇక్కడ చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం కళాశాల రూపురేఖలు యూనివర్సిటీని తలపించేలా ఉన్నాయని కొనియాడారు.ఈ సందర్భంగా సెంట్రల్, స్టేట్ యూనివర్సిటీల్లో ప్రవేశాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. రాబోయే విద్యా సంవత్సరంలో మరిన్ని ర్యాంకులు సాధించే లక్ష్యంతో ఉచిత కోచింగ్ తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు త్రాసు వెంకటరమణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి. నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి. రవీందర్, ఎన్‌సీసీ సీటీవో డాక్టర్ గుమ్మడి నరేష్, అధ్యాపకురాలు నాగరేఖారాణి, సీనియర్ అసిస్టెంట్ అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

# బంగారానికి ఇక దుబాయే దిక్కు!



స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కారణంగా దుబాయ్ నుంచి పసిడి, వెండి దిగుమతులు పెరిగే అవకాశం ఉందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ సంస్థ (జీటీఆర్ఐ) తెలిపింది. 2022లో 120 టన్నులతో మొదలైన కోటా 2027లో 200 టన్నులకు పెరగనుంది. ఇది భారత్ పసిడి దిగుమతుల్లో నాలుగో వంతుకు సమానం. కొత్త ఎంఎఫ్ఎన్ టారిఫ్ 15 శాతంగా ఉండగా, దుబాయ్ నుంచి దిగుమతులకి 14 శాతానికి పరిమితమవుతుందని జీటీఆర్ఐ పేర్కొంది. ఒక్క శాతం వ్యత్యాసం ప్రయోజనం పొందేందుకు దుబాయ్ మార్గం ద్వారా వ్యాపారులు పసిడిని మరింతగా దిగుమతి చేసుకునే అవకాశం ఉందని వివరించింది. 2012కి ముందు విలువతో సంబంధం లేకుండా 10 గ్రాములకు రూ. 300 చొప్పున సుంకం ఉండేది. 2012 జనవరిలో బంగారం విలువలో 2 శాతం కస్టమ్స్ సుంకం విధించారు. అదే ఏడాది మార్చిలో బడ్జెట్‌లో 4 శాతానికి పెంచారు. 2013లో రుపాయి మారకం, విదేశీ మారకం నిల్వలు పడిపోయిన కారణాలతో పసిడిపై దిగుమతి సుంకాలు మూడు సార్లు పెరిగాయి. మొదట 4 నుంచి 6 శాతానికి, తర్వాత 8 శాతానికి, ఆ పైన 10 శాతానికి పెరిగాయి. 2014--18 మధ్యకాలంలో 10 శాతమే అమల్లో ఉండగా, 2019లో దాన్ని 12.5 శాతానికి పెంచారు. 2021 బడ్జెట్‌లో 10.75 శాతానికి తగ్గించి, మళ్లీ 2022లో 15 శాతానికి పెంచారు. 2024లో దేశీయంగా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు 6 శాతానికి తగ్గించారు.

**ప్రత్యామ్నాయాల్లేవా..?**

2014లో మోదీ ఆధ్వర్యంలో కేంద్రంలో బీజేపీ సర్కారు కొలువైన తర్వాత భౌతిక రూపంలో పసిడి దిగుమతులు తగ్గించేందుకు కొన్ని ప్రయత్నాలు చేసింది అవేంటంటే..

ప్రభుత్వ గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్

2015లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రకటించింది. ఇళ్లలో ఉన్న నిరుపయోగ బంగారాన్ని వినియోగంలోకి తీసుకురావాలన్నది ఈ పథకం లక్ష్యం. భౌతిక రూపంలో ఉన్న బంగారాన్ని బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తే, ఆ విలువపై 2.25--2.5 శాతం రాబడిని ఆఫర్ చేశారు. భౌతిక బంగారంపై భారతీయులకు ఉన్న మక్కువ వల్ల ఆశించిన స్పందన రాలేదు. దీంతో 2025లో ఈ పథకాన్ని నిలిపివేశారు.

**సావరిన్ గోల్డ్ బాండ్ (ఎస్‌జీబీ)**

భౌతిక బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం 2015లో సార్వభౌమ బంగారం బాండ్లకు శ్రీకారం చుట్టింది. 8 ఏళ్ల కాలవ్యవధి. బాండ్ కొనుగోలు ధరపై ఏటా 2.5 శాతం వడ్డీ ఎనిమిదేళ్ల పాటు రాబడిగా అందుతుంది. దీంతో ఈ పథకం విజయవంతమైంది. 8 ఏళ్ల కాలవ్యవధి తర్వాత నుంచి బాండ్లు క్రమంగా మెచ్యూరిటీకి రావడం.. ఈ కాలంలో పసిడి ధరలు గణనీయంగా పెరిగిపోవడంతో ప్రభుత్వంపై చెల్లింపుల భారం భారీగా పెగిపోయింది. పెట్టుబడిపై 150--200 శాతం అధికంగా చెల్లించాల్సి వచ్?చంది. దీంతో 2025 నుంచి అనధికారికంగా ఈ పథకానికీ ప్రభుత్వం గుడ్‌బై చెప్పింది.

**ఈటీఎఫ్‌లు**

బంగారం, వెండి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు), డిజిటల్ గోల్డ్ తదితర డిజిటల్ సాధనాల్లోనూ పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్నాయి. కానీ, కొనుగోలు విలువకు సరిపడా భౌతిక లోహాలను ఫండ్స్ సంస్థలు సమకూర్చుకుని ఖజానాల్లో భద్రపరచాల్సి ఉంటుంది. కనుక ఒక రకంగా భౌతికంగా ఆ మేరకు కొనుగోలు చేయాల్సిందే. కానీ, ఇక్కడ గమనించాల్సిన అంశాలు కొన్ని ఉన్నాయి. ఒకవేళ మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు దేశీయంగా ఇప్పటికే అందుబాటులో ఉన్న బంగారాన్ని బ్యాకెండ్‌గా వినియోగించుకుంటే విదేశాల నుంచి అదనంగా దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఉండదు. బంగారం, వెండి డిజిటల్ రూపంలో ఉంటే కావాల్సినప్పుడు విక్రయించి, కొనుగోలు చేసుకుంటూ ఉంటారు. దీంతో చలామణి పెరుగుతుంది. పసిడిపై సుంకాల విధింపు దేశీయంగా గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లకి సానుకూలంగా ఉంటుందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# మొబైల్స్, ఏసీ రేట్లకు రెక్కలు

**రూ.20 వేలకు చేరనున్న ఎంట్రీ లెవెల్ 5జీ ఫోన్ ధర**

**రూ. 40 వేలకు 3 స్టార్ 1.5 టన్ను ఏసీలు**

**ముడి వస్తువుల వ్యయాల పెరుగుదల, రూపాయి పతనం కారణం**



ముడి వస్తువుల వ్యయాల పెరుగుదల, రూపాయి విలువ క్షీణిస్తుండటం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల్లాంటి ప్రతికూల పరిస్థితులతో మొబైల్స్, టీవీల నుంచి ఎయిర్ కండీషనర్ల వరకు అన్నింటి రేట్లకు రెక్కలొస్తున్నాయి. గత నవంబర్--డిసెంబర్ నుంచి స్మార్ట్‌ఫోన్లు, టీవీల రేట్లు ప్రతి 30--60 రోజులకోసారి పెరుగుతూనే ఉన్నాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. సాధారణంగా ఉత్పత్తి పరిమాణం పెరిగే కొద్దీ, ముడి వస్తువుల వ్యయాలు తగ్గి కంపెనీలు చౌకగా ఉత్పత్తులను అందించేందుకు ప్రయత్నిస్తాయి. ఒకవేళ కొన్నాళ్లు పరిస్థితి అటూ ఇటూ అయినా అమ్మకాలను పోగొట్టుకోవడానికి ఇష్టపడక, అదనపు భారమేదైనా పడితే తామే భరించి, రేట్లను పెంచకుండా జాగ్రత్త పడుతుంటాయి. కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకపోవడంతో భారాన్ని వినియోగదారులకి బదలాయిస్తున్నాయి. దీనితో ఎంట్రీ లెవెల్ టీవీలు, స్మార్ట్‌ఫోన్ల ధరలు తిరిగి 6--8 ఏళ్ల క్రితం నాటి స్థాయికి చేరుకుంటున్నాయి. వేసవి వడగాలి..: ఏసీల్లో పెద్ద ఎత్తున అమ్ముడయ్యే కేటగిరీ ఉత్పత్తులు, ఫ్రిజ్‌లు,, వాషింగ్ మెషిన్ల ధరలు కూడా ఈ నెల నుంచి భారీగా పెరుగుతున్నాయి. తొలిసారిగా కొనుక్కునే వారు ఎక్కువగా మొగ్గు చూపే 3 స్టార్ 1.5 టన్ను ఏసీల రేట్లు గతేడాది వేసవిలో సుమారు రూ. 32,000--34,000గా ఉండగా ఈ ఏప్రిల్‌లో రూ. 37,000--40,000కు పెరగనున్నాయి. కమోడిటీల ధరలు పెరగడం, కొత్త ప్రమాణాల అమలు కారణంగా ఏసీల రేట్లు 12 శాతం వరకు పెరగనున్నట్లు బ్లూస్టార్ గ్రూప్ ప్రెసిడెంట్ మోహిత్ సూద్ ఇటీవలే వెల్లడించారు. ఏప్రిల్ నుంచి ఈ పెంపు అమల్లోకి రానున్నట్లు వివరించారు.మరోవైపు, ఎంట్రీ లెవెల్ 5జీ స్మార్ట్‌ఫోన్ల రేట్లు దీపావళి సమయంలో రూ. 10,000 లోపు ఉండగా, ప్రస్తుతం 13,000--14,000కి చేరాయి. కొన్ని బ్రాండ్స్ అయితే రాబోయే 2--3 నెలల్లో ఈ ఫోన్ల రేట్లు రూ. 20,000కి కూడా చేరొచ్చని చెబుతున్నాయి. 32 అంగుళాల స్మార్ట్ టీవీ రేటు గతేడాది రూ. 6,500 స్థాయిలో ఉంటే, ఇప్పుడు రూ. 8,500గా ఉందని, మే నాటికి రూ. 10,000కు చేరొచ్చనేది పరిశ్రమ వర్గాలు మాట. వివో, ఒప్పో, శాంసంగ్, షావోమీలాంటి బ్రాండ్లు కొన్ని స్మార్ట్‌ఫోన్ల రేట్లను 10 శాతం వరకు పెంచనున్నట్లు సంకేతాలిచ్?చనట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. మెమొరీ చిప్‌ల రేట్లు గత 5--6 నెలలుగా పెరగడం, గల్ఫ్ యుద్ధంతో పాటు రూపాయి బలహీనపడటమనేది కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వివరించాయి.

**సెకండ్ హ్యాండ్ ఫోన్స్ వైపు చూపు..**

సాధారణంగా త్రైమాసికాలవారీగా రేట్లను తగ్గించడం, డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లు ప్రకటించడం ద్వారా కస్టమర్లను ఆకర్షించేందుకు, తమ ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకునేందుకు కంపెనీలు ప్రయత్నిస్తుంటాయి. కానీ ప్రస్తుతం అలాంటివేమీ లేకపోగా రేట్లు మరో పది శాతం వరకు పెరగనున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనితో డిమాండ్‌పైనా ప్రభావం పడుతోంది. కొత్త ఫోన్లకు బదులు సెకండ్ హ్యాండ్, రీఫర్బిబ?డ ఫోన్ల వైపు కొందరు కొనుగోలుదారులు మొగ్గు చూపుతుండగా, మరికొందరు పూర్తిగా కొనుగోలు నిర్ణయాన్నే వాయిదా వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రూ. 20,000 వరకు ఖరీదు చేసే ఫోన్లపై జీఎస్‌టీని 5 శాతానికి తగ్గించాలంటూ ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేసేందుకు మొబైల్ రిటైలర్ల సంఘం సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఇది 18 శాతంగా ఉంది.

## భారత్‌లో ఒరాకిల్ 12,000 మందికి ఉద్వాసన

### ప్రపంచవ్యాప్తంగా 30,000 ఉద్యోగాల కోత

న్యూఢిల్లీ: యూఎస్ ఐటీ దిగ్గజం ఒరాకిల్ తాజాగా దేశీయంగా విధులు నిర్వహిస్తున్న 12,000 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది. ఈ బాటలో ప్రపంచవ్యాప్తంగా 30,000 ఉద్యోగాలకు కోత పెట్టినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. వచ్చే నెలలో మరింత మందిని ఉద్యోగాల నుంచి తప్పించనున్నట్లు సమాచారం. దేశీయంగా కంపెనీలో సుమారు 30,000 మంది పనిచేస్తున్నారు. అయితే ఈ అంశాలపై స్పందించేందుకు ఒరాకిల్ నిరాకరించడం గమనార్హం! సిబ్బందికి ఈమెయిల్ ద్వారా ఉద్యోగ కోత వివరాలను ఒరాకిల్ వెల్లడించినట్లు తెలుస్తోంది. కనీసం ఏడాదిపాటు సేవలందించిన ఉద్యోగులకు 15 రోజుల వేతనంసహా.. లీవ్ ఎన్‌క్యాబమెంట్, అర్హతగలవారికి గ్రాట్యుటీ తదితర ప్రయోజనాలు ఆఫర్ చేస్తోంది.

## పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు ఇలా..

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, పీపీఎఫ్ సహా చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్రం వరుసగా ఎనిమిదో త్రైమాసికంలోనూ యథాతథంగా కొనసాగించనుంది. 2026--27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి సంబంధించి ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు వివిధ స్మాల్ సేవింగ్స్ స్కీములపై వడ్డీ రేట్లలో మార్పులేమీ ఉండవని ఆర్థిక శాఖ సోమవారం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం సుకన్య సమృద్ధి స్కీముపై 8.2 శాతంగా, మూడేళ్ల టర్మ్ డిపాజిట్లపై 7.1 శాతంగా, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), పోస్టాఫీస్ సేవింగ్స్ డిపాజిట్ స్కీములపై వరుసగా 7.1 శాతం, 4 శాతంగా వడ్డీ రేట్లు ఉంటాయి. కిసాన్ వికాస పత్రాలపై 7.5 శాతం, ఎన్ఎస్‌సీలపై 7.7 శాతం, మంత్లీ ఇన్‌కం స్కీముపై 7.4 శాతంగా వడ్డీ రేటు కొనసాగుతుంది. కేంద్రం చివరిసారిగా 2023--24 నాలుగో త్రైమాసికంలో కొన్ని పథకాల రేట్లను మార్చింది.


## సుంకాల పెంపుతో పరిశ్రమ ఆందోళన

### స్మగ్లింగ్, బ్లాక్ మార్కెటింగ్ ముప్పు..

### ఆభరణాల వ్యాపారానికి విఘాతం

పసిడి, వెండిపై సుంకాల మోతతో ఆభరణాల మార్కెట్ గందరగోళంలో పడింది. దిగుమతులు తగ్గి విదేశీ మారకం నిల్వలను నిలబెట్టుకునేందుకు, తద్వారా రూపాయి విలువ పడిపోకుండా చూసుకునేందుకు ఇది దోహదపడనుంది. అలాగే, కొత్త కొనుగోళ్ల కోసం దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి లేకుండా పాత వాటిని కొత్త వాటికి మార్చుకునేలా ప్రోత్సహించడం ద్వారా రీసైక్లింగ్‌కి ఊతమివ్వనుంది. అయితే, అదే సమయంలో స్మగ్లింగ్ రిస్కులు పెరుగుతాయని, ఆభరణాల వ్యాపారాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. పసిడి, వెండి దిగుమతులపై సుంకాల మోత పలు సమస్యలకు దారి తీస్తుందని పరిశ్రమవర్గాలు భావిస్తున్నాయి. దీనితో వజ్రాభరణాల పరిశ్రమ మరింత గడ్డుకాలం ఎదుర్కొనాల్సి వస్తుందని ఎగుమతిదార్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్మగ్లింగ్, బ్లాక్ మార్కెటింగ్ రిస్కులు పెరిగిపోతాయని హెచ్చరిస్తున్నారు. పరిశ్రమకు వెన్నెముకలాంటి లఘు, చిన్న, మధ్యతరహా తయారీదార్లు ఇప్పటికే నిధుల కొరత ఎదుర్కొంటూ ఉండగా, తాజా పరిణామం అశనిపాతంలా మారుతుందన్నారు. దిగుమతి సుంకాలను పెంచడం వల్ల సాధారణంగానే ధరలు పెరుగుతాయని, కాకపోతే కొనుగోళ్లను తగ్గించడానికి ఉపయోగపడకపోవచ్చని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో పసిడి రేట్లు రెట్టింపైనప్పటికీ దిగుమతులు అదే నిష్పత్తిలో తగ్గకపోవడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. ఈ నేపథ్యంలో సుంకాల పెంపులాంటి చర్యల వల్ల స్మగ్లింగ్‌కి ఊతం లభిస్తుందని, ఎగుమతి వ్యయాలు పెరిగిపోతాయని ఎగుమతిదార్లు తెలిపారు.'పొదుపు చర్యలు, బులియన్ దిగుమతులపై సుంకాల పెంపు వల్ల వ్యాపారం మరింత కష్టతరం అవుతుంది. గ్రే మార్కెట్, స్మగ్లింగ్ పెరిగి, ఎకానమీలో సమాంతర వ్యవస్థ ఏర్పాటుకు దారి తీసే ముప్పు ఉందని పరిశ్రమ ఆందోళన చెందుతోంది' అని అఖిల భారత రత్నాభరణాల మండలి (జీజేసీ) చైర్మన్ రాజేష్ రోక్డే తెలిపారు. కస్టమ్స్ సుంకం, జీఎస్‌టీ, వ్యవసాయ సెస్సులన్నీ కలగలిసిన దిగుమతి సుంకాల పెంపుతో 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ. 27,000 మేర భారం అవుతుందని చెప్పారు. సుంకాలను పెంచడం వల్ల బంగారం రేట్లు మరింత పెరగడం తప్ప దిగుమతులకు అడ్డుకట్ట పడటం చాలా అరుదని రత్నాభరణాల ఎగుమతుల ప్రోత్సాహక మండలి (జీజేఈపీసీ) చైర్మన్ కిరీట్ భన్సాలీ వ్యాఖ్యానించారు. పసిడి దిగుమతి సుంకాల పెంపుతో స్వల్పకాలికంగా ఆభరణాల విక్రయ పరిమాణం తగ్గుతుందని జ్యుయలర్లు తెలిపారు. అయితే, డిమాండ్ స్థిరంగానే ఉండొచ్చని వివరించారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, భారీ క్రూడాయిల్ ధరలు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గే వరకు పెంచిన సుంకాలు ఏడాది పాటు కొనసాగే అవకాశం ఉందని సెన్కో గోల్డ్ అండ్ డైమండ్స్ ఎండీ, సీఈవో సువంకర్ సేన్ చెప్పారు. పరిమాణంపరంగా 10--15% ప్రభావం పడినప్పటికీ, విలువపరంగా లావాదేవీలు అధిక స్థాయిలోనే ఉంటాయన్నారు. వినియోగదారులు తేలికపాటి ఆభరణాలను కొనేందుకు మొగ్గు చూపొచ్చన్నారు. మరో వైపు, సంస్కృతి, పెట్టుబడులపరంగా బంగారానికి ప్రాధాన్యత ఉన్న నేపథ్యంలో పెళ్లిళ్లు, పండుగల సందర్భంగా కొత్తగా కొనుగోలు చేసే వారి కారణంగా పసిడికి డిమాండ్ కొనసాగుతుందని తెలిపారు.

# కారు కొనాలంటే.. అదనపు భారం!



కొత్త కారు కొనాలనుకునే ప్లాన్ చేస్తున్నారా?, అయితే ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో మీరు కొంత ఎక్కువ డబ్బు వెచ్చించాల్సి ఉంటుంది. దీనికి కారణం ఆటోమొబైల్ కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను పెంచడమే. టాటా మోటార్స్ నుంచి.. బీఎండబ్ల్యూ, మెర్సిడెస్-బెంజ్, ఎంజీ మోటార్, హోండా మోటార్స్ వంటి పలు ప్రధాన ఆటోమొబైల్ తయారీ సంస్థలు ఏప్రిల్ 1 నుంచి ధరల పెంపును ప్రకటించాయి. బీఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్ వంటి లగ్జరీ బ్రాండ్‌లు ధరలను సుమారు 2 శాతం మేర పెంచనున్నాయి. మరోవైపు. టాటా మోటార్స్ టియాగో, నెక్సాన్, సఫారీ వంటి జనాదరణ పొందిన మోడళ్ల ధరలను రూ.13,000 వరకు పెంచుతోంది. ధరల పెరుగుదలకు ప్రధాన కారణం.. పెరుగుతున్న ఖర్చులు, బలహీనపడుతున్న రూపాయి, అధిక ముడిసరుకుల ధరలు, పెరిగిన రవాణా ఖర్చులు అని సంస్థలు వెల్లడిస్తున్నాయి.

# జేబులో జ్యూసర్.. బాటిల్ బ్యాగ్: ఇవిగో సమ్మర్ గ్యాడ్జెట్స్

ఆఫీసులో ఉన్నప్పుడైనా లేదా జిమ్ పూర్తి చేసొచ్చినా, బయట దొరికే షుగర్ డ్రింక్స్ తాగి విసిగిపోయారా? ఎక్కడున్నా సరే 'ఫ్రెష్'గా జ్యూస్ చేసుకోవాలనుకుంటున్నారా? ఇందుకోసమే వచ్చేసింది ఈ రీచార్జబుల్ పోర్టబుల్ జ్యూసర్! ఇది మామూలు మిక్సీ కాదు, మీరు ఎక్కడికి వెళ్లినా వెంట తీసుకెళ్లగలిగే ఒక మినీ మ్యాజిక్ బాటిల్! పైగా దీనికి వైర్లు లేదా ప్లగ్ పాయింట్లతో పనిలేదు. ఇందులో ఉన్న పవర్‌ఫుల్ బ్యాటరీని మీ మొబైల్ చార్జర్ లేదా పవర్ బ్యాంక్‌తో చార్జ్ చేసుకుంటే చాలు. ప్రయాణాల్లో ఉన్నా, క్యాంపింగ్‌లో ఉన్నా సెకన్లలో తాజా ఫ్రూట్ జ్యూస్‌లు, స్మూతీలు రెడీ అయిపోతాయి. జ్యూసర్ లీక్--ప్రూఫ్ డిజైన్‌తో వస్తుంది, కాబట్టి మీ బ్యాగ్‌లో పెట్టుకున్నా చిందుతుందనే భయం ఉండదు. ధర రూ. 570 మాత్రమే!



## 'ఇక 7 రోజులు మాత్రమే'.. బర్త్ డేకు బిగ్ సర్‌ప్రైజ్

జూనియర్ ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తోన్న పీరియాడికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్(ప్రచారంలో ఉన్న టైటిల్). ఈ చిత్రంలో కాంతార బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈనెల 20న యంగ్ టైగర్ బర్త్ డేకు ఏదైనా సర్‌ప్రైజ్ ఇస్తారా? అని వెయిటింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ నెల 20న జూనియర్ బర్త్ డే సందర్భంగా డ్రాగన్ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఇంకా కేవలం 7 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని చిత్ర బృందం ట్వీట్ చేసింది. దీంతో యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్, నవీన్ యేర్నెని, వై. రవిశంకర్, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది.



# అక్షయ్‌ఖన్నాకు ప్రశాంత్ గ్రీటింగ్స్

### మహాకాళిపై త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటన



బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా కేవలం తన నటనతోనే మాట్లాడతారని, ఆయనతో కలిసి పనిచేయడం తనకు దక్కిన గౌరవమని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రశాంత్ వర్మ ప్రత్యేక పోస్ట్‌ను పంచుకున్నాడు. నిజమైన టాలెంట్‌కు అరుపులు అవసరం లేదని నిరూపించే నటుడు అక్షయ్ ఖన్నా. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, పెర్ఫార్మెన్స్ ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన క్లాస్‌ను చాటుతాయని ప్రశాంత్ వర్మ కొనియాడారు. అలాగే ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న 'మహాకాళి', 'అధీర', మరియు 'జై హనుమాన్' చిత్రాల గురించి త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు. అక్షయ్ ఖన్నా ప్రస్తుతం ప్రశాంత్ వర్మ నిర్మిస్తున్న 'మహాకాళి' చిత్రంలో అసుర గురువు 'శుక్రాచార్యుడి' పాత్రలో నటిస్తున్నారు. ఇది ఆయనకు తెలుగులో తొలి చిత్రం కావడం విశేషం. ప్రస్తుతం అక్షయ్ ఖన్నాకు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయిందని, అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చిందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రశాంత్ వర్మ క్రియేట్ చేస్తున్న ఈ మైథలాజికల్ యూనివర్స్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

## అప్పుడు వాళ్ల కష్టాలు కనపడలేదా సార్??.. శిరీష్‌కు రవిశంకర్ కౌంటర్



టాలీవుడ్‌లో పర్సంటేజీ విధానంపై వివాదం మరింత ముదురుతోంది. ఇప్పటికే సింగిల్ స్క్రీన్స్ థియేటర్లలో టికెట్ రేట్లు పెంచే ?ప్రసక్తే లేదని నిర్మాత దిల్ రాజు సోదరుడు శిరీష్ రెడ్డి స్పష్టం చేశారు. పర్సంటేజీ విధానంపై ఎగ్జిబిటర్ల బతుకులు ఆధారపడి ఉన్నాయని తెలిపారు. నిర్మాతలంతా మా బాధలను అర్థం చేసుకోవాలని అన్నారు. ?ప్రభుత్వం జీవోలు ఇచ్చినా సరే టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని అన్నారు. తాజాగా శిరీష్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ స్పందించారు. మీ చేతిలో పెద్ద సినిమా లేకపోవడంతో ఇప్పుడు పర్సెంటేజ్ విధానం అమలు చేయాలని అనడం కరెక్ట్ కాదని అన్నారు. హరిహర వీరమల్లు నుంచి ఈ సమస్య మొదలైందని తెలిపారు. ఆ తర్వాత వార్ 2, కూలీ, ఓజీ, అఖండ, నారీ నారీ నడుమ మురారి, చిరంజీవి మూవీ కూడా రిలీజ్ చేశారని గుర్తు చేశారు. అప్పుడు మీకు ఎగ్జిబిటర్ల కష్టాలు కనపడలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు మీ చేతిలో సినిమా లేకపోతే పర్సంటేజీ అని డిమాండ్ చేయడం మంచిది కాదన్నారు. ఏదైనా ఉంటే కూర్చోని మాట్లాడుకుందామని రవిశంకర్ అన్నారు. యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రవిశంకర్ మాట్లాడారు. పెద్ది సినిమా నుంచే పర్సంటేజ్ కావాలని పట్టు పడుతున్నారు.. కానీ నిర్మాతలకు సమస్యలు ఉన్నాయని తెలిపారు. వీటిపై కూర్చొని మాట్లాడుకుంటే సరిపోతుందన్నారు. ఈ ప్రెస్‌మీట్‌కు నాగవంశీ, సాహు గారపాటి, సతీశ్ కిలారు కూడా హాజరయ్యారు. ఎగ్జిబిటర్ల పర్సంటేజీ విధానంపై నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడారు. 300 మల్టిప్లెక్స్ స్క్రీన్స్ ఉన్న ఓ ఎగ్జిబిటర్, సింగిల్ స్క్రీన్స్ బాధలు చెబుతుంటే వినడానికి నవ్వొచ్చినా ఏమీ చేయలేకపోతున్నామని కౌంటరిచ్చారు. సీ సెంటర్ నుంచి బీ, ఏ సెంటర్ వరకు ఎక్కడ స్థలం కనిపిస్తే అక్కడ మల్టిప్లెక్స్‌లు కట్టేశారని విమర్శించారు. సింగిల్ స్క్రీన్స్‌కు రావాల్సిన రెవెన్యూ రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఆ ఎగ్జిబిటర్ సింగిల్ స్క్రీన్స్ కష్టాలు చెబుతుంటే హాస్యాస్పదంగా ఉందని నిర్మాత నాగ వంశీ ఎద్దేవా చేశారు. పెద్ది సినిమా వస్తుంటే పూజలు చెయ్యాల్సింది పోయి ఇలా బెదిరించడం సరికాదన్నారు.

# కొత్త సినిమా కోసం మారుతి కసరత్తు



రాజా సాబ్ సినిమాతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన దర్శకుడు మారుతి సైలెంట్ అయ్యారు. ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్‌పై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్ట్‌కు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా, మారుతి తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి రావాలని ఈ దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.



# రిషబ్‌శెట్టి సంచలన నిర్ణయం

### హోంబలే ఫిల్మ్స్ సహా పలువురి సోషల్ మీడియా అన్‌ఫాలో

దక్షిణాది సినీ పరిశ్రమలో సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. రిషబ్ శెట్టి చేసిన పని ఇప్పుడు టాలీవుడ్, సాండల్‌వుడ్ ఇండస్ట్రీల్లో హాట్ టాపిక్‌గా మారింది. తనకు బ్రేక్ ఇచ్చిన నిర్మాణ సంస్థతో పాటు అత్యంత సన్నిహితులను కూడా సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేయడం సంచలనంగా మారింది. ప్రత్యేకంగా 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ అధికారిక ఖాతాను రిషబ్ శెట్టి అన్‌ఫాలో చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఆ సంస్థ అధినేత విజయ్ కిరగందూర్ వ్యక్తిగత ఖాతాను మాత్రం ఇంకా ఫాలో అవుతుండటం గమనార్హం. దీంతో సమస్య సంస్థతోనా? లేక నిర్వహణతోనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇది మాత్రమే కాదు, కన్నడ ఇండస్ట్రీలో తనకు అత్యంత సన్నిహితుడైన రాజ్ బి. శెట్టిను కూడా రిషబ్ అన్‌ఫాలో చేయడం మరింత చర్చనీయాంశమైంది. వీరిద్దరూ కలిసి ఎదిగిన స్నేహితులు కావడంతో ఈ పరిణామం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అదేవిధంగా 'కాంతార' చిత్రంలో నటించిన రుక్మిణి వసంత్‌ను కూడా అన్‌ఫాలో చేయడం ఊహాగానాలకు తావిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నెటిజన్లు వివిధ కోణాల్లో చర్చిస్తున్నారు. ఇది నిజంగానే వ్యక్తిగత విభేదాల ఫలితమా? లేక కొత్త సినిమా ప్రమోషన్ కోసం వేసిన స్ట్రాటజీనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే, రిషబ్ శెట్టి కెరీర్ ప్రస్తుతం పీక్స్‌లో ఉంది. కాంతార సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా జై హనుమాన్ చిత్రంలో హనుమంతుడి పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో నటించేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సక్సెస్ సమయంలో టీమ్ సభ్యులను సోషల్ మీడియా నుంచి దూరం పెట్టడం వెనుక అసలు కారణం ఏమిటనేది ఇప్పటికీ మిస్టరీగానే ఉంది.

## ఆ స్టార్ డైరెక్టర్‌తో మరోసారి .. హిట్ మూవీకి సీక్వెల్ రానుందా



మంగాత్తా చిత్ర కాంబో రిపీట్ కానుందా? అంటే కోలీవుడ్‌లో అవుననే టాక్ వినిపిస్తోంది. స్టార్ హీరో అజిత్, దర్శకుడు వెంకట్ ప్రభులది హిట్ కాంబినేషన్ అన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వీరి కాంబోలో 2010లో తెరకెక్కిన మంగాత్తా చిత్రం సంచలన విజయాన్ని సాధించింది. ఆ చిత్రంలో నటుడు అజిత్‌ను విలనిజంతో కూడిన స్టైలిష్ పాత్రలో చూపించి సక్సెస్ అయ్యారు డైరెక్టర్.దీంతో వీరి కాంబినేషన్ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ సమయం ఇప్పుడు రానుంది. దర్శకుడు వెంకట్ ప్రభు.. శివకార్తికేయన్ హీరోగా చిత్రం చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయాన్ని నటుడు శివకార్తికేయన్ కూడా తెలిపారు. అయితే ఈ చిత్రం ప్రారంభంలో ఆలస్యం జరగనున్నట్లు తెలిసింది. దీంతో దర్శకుడు వెంకట్ ప్రభు ఇటీవల నటుడు అజిత్‌ను కలిసి కథ వినిపించినట్లు సమాచారం.అది ఆయనకు నచ్చడంలో అందులో నటించడానికి ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. కాగా అజిత్ 2027 జనవరి వరకు చిత్రాల్లో నటించనని ఇంతకు ముందే ప్రకటించిన విషయం తెలిసిందే. అదేవిధంగా ఆయన 64వ చిత్రాన్ని గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రం ఫేమ్ ఆధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో నటించనున్నట్లు ప్రచారంలో ఉంది. దీంతో వెంకట్ ప్రభు దర్శకత్వంలో అజిత్ నటించే చిత్రం ఎప్పుడు ప్రారంభం అవుతుంది? దానికి సంబంధించిన వివరాలు ఏమిటి? అన్నది తెలియాలంటే మరికొద్ది కాలం ఆగాల్సిందే. ఇకపోతే ఇది మాంగాత్తాకు సీక్వెల్‌గా ఉంటుందా? లేక కొత్త కథా చిత్రంగా ఉంటుందా? అనే ఆసక్తి నెలకొంది.

# జోడీ కుదిరింది

సల్మాన్ ఖాన్ హీరోగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో ఓ సినిమా రానుందని, ఈ చిత్రాన్ని 'దిల్' రాజు, శిరీష్ నిర్మించనున్నారనే టాక్ వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో సల్మాన్ ఖాన్ సరసన నయనతార నటించడం దాదాపు ఖరారైయిందని, కథ నచ్చి ఆమె ఒప్పుకున్నారని సమాచారం.ఈ జోడీ గురించి త్వరలోనే అధికారిక ప్రకటన రానుందట. ఇక ఈ సినిమా చిత్రీకరణను ఏప్రిల్ చివర్లో ప్రారంభించడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. వచ్చే ఏడాది రంజాన్ సందర్భంగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని భోగట్టా. మరోవైపు ప్రస్తుతం సల్మాన్ 'మాతృభూమి' సినిమా చిత్రీకరణతో బిజీగా ఉన్నారు. ఈ సినిమా ఈ ఏడాదే విడుదల కానుంది.





Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.